# పెన్ పవర్

12 YEARS PEN POWER JOURNEY 2014 - 2026 ప్రశ్నించడం మన హక్కు

విశాఖపట్నం | హైదరాబాద్ | ఉభయ గోదావరి | ఎన్. టి. ఆర్ | గుంటూరు | ప్రకాశం | నెల్లూరు | తిరుపతి | చిత్తూరు | కడప

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక :283 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తిరుపతి సోమవారం 19 అక్టోబర్ 2026 వెల : 5/-రూ ॥

VOLUME :1 ISSUE :283 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : TIRUPATI MON 19 OCTOBER 2026 PRICE : 5/- RS

Simultaneously Published form Tirupati, Chittoor,Srikakulam,Ongole,Visakhapatnam,Kakinada,West Godavari,Bapatla,Narasarao Peta, Ongole, SPSR Nellore, Tirupati, YSR Kadapa,Circulated by : manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur,Kurnool,Anantapur


# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

## గవర్నర్‌ను కలిసిన జగన్

- స్థానిక ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార పక్షం అక్రమాలకు పాల్పడుతోందని ఫిర్యాదు
- ఎన్నికల ప్రక్రియకు కేంద్ర బలగాల పర్యవేక్షణ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి
- ఓటమి భయంతోనే చంద్రబాబు దాడులు చేయిస్తున్నారని ఆరోపణ
- ప్రజాస్వామ్య పరిరక్షణకు న్యాయపరమైన పోరాటం చేస్తామని స్పష్టీకరణ



రాష్ట్రంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని వైసీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి జగన్ గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్‌ను కోరారు. ఆదివారం ఆయన రాజ్‌భవన్‌లో గవర్నర్‌తో భేటీ అయ్యారు. పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార కూటమి అప్రజాస్వామిక పద్ధతులకు పాల్పడుతోందని, ప్రతిపక్ష అభ్యర్థులను నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. సమావేశం అనంతరం జగన్ మీడియాలో

- మిగతా 2లో

### నామినేషన్ల గడువు ముగుస్తోంది.. వెంటనే ఈసీ జోక్యం చేసుకోవాలి: జగన్

- రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పునేఠాను కలిసిన జగన్
- స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ దౌర్జన్యాలకు పాల్పడుతోందంటూ ఫిర్యాదు
- నామినేషన్లు వేయకుండా అడ్డుకుంటున్నారని ఆరోపణ
- టీడీపీ కార్యకర్తలకు పోలీసులు సహకరిస్తున్నారని ఫిర్యాదు

- మిగతా 2లో






## ఏపీలో మున్సిపల్ ఎన్నికలు.. ముగిసిన నామినేషన్ల గడువు

- చివరి రోజు భారీగా తరలివచ్చిన అభ్యర్థులు
- దర్శిలో సమయానికి చేరుకోలేక 25 మంది వైసీపీ అభ్యర్థుల వెనుదిరిగిన వైనం
- అక్టోబర్ 19న నామినేషన్ల పరిశీలన, 28న పోలింగ్
- అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

ఆంధ్రప్రదేశ్‌లో మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో కీలక ఘట్టమైన నామినేషన్ల స్వీకరణ ముగిసింది. రాష్ట్రంలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీలకు నామినేషన్లు దాఖలు చేసేందుకు విధించిన గడువు ఆదివారం (అక్టోబర్ 18) మధ్యాహ్నం 3 గంటలతో ముగిసింది. చివరి రోజు కావడంతో రాష్ట్రవ్యాప్తంగా రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలు అభ్యర్థులు, వారి మద్దతుదారులతో కిటకిటలాడాయి. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల సమయానికి కార్యాలయ ప్రాంగణాల్లో ఉన్న వారందరికీ అధికారులు టోకెన్లు జారీ చేసి, వారి నుంచి నామినేషన్ పత్రాలను స్వీకరించారు. ప్రధాన రాజకీయ పార్టీలైన టీడీపీ, వైసీపీ, జనసేన, బీజేపీతో పాటు స్వతంత్ర అభ్యర్థులు పెద్ద సంఖ్యలో నామినేషన్లు దాఖలు చేశారు. దీంతో పురపోరు రసవత్తరంగా మారనుంది.

### దర్శిలో వైసీపీకి ఎదురుదెబ్బ

ప్రకాశం జిల్లా దర్శిలో వైసీపీకి ఊహించని పరిణామం ఎదురైంది. గడువు ముగియడంతో దాదాపు 25 మంది వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయలేకపోయారు. సమయానికి కార్యాలయానికి చేరుకోలేకపోవడంతో వారు నిరాశగా వెనుదిరగాల్సి వచ్చింది. ఈ పరిణామం స్థానికంగా చర్చనీయాంశమైంది.

### తదుపరి షెడ్యూల్ ఇదే

నామినేషన్ల పర్వం ముగియడంతో ఎన్నికల సంఘం తదుపరి ప్రక్రియపై దృష్టి సారించింది.

- మిగతా 2లో

## ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్



- వైసీపీనే క్షేత్రస్థాయిలో గొడవలు సృష్టిస్తోందని పల్లా ఆరోపణ
- జగన్‌పై ఉన్న కేసులను గుర్తు చేసిన టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు
- స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణే కూటమి ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం

పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన విధించాలంటూ వైసీపీ చేస్తున్న డిమాండ్, ప్రజల దృష్టిని మళ్లించేందుకు పన్నిన రాజకీయ ఎత్తుగడ అని టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు విమర్శించారు. ఒకవైపు క్షేత్రస్థాయిలో ఉద్దేశపూర్వకంగా గొడవలు సృష్టిస్తూ, మరోవైపు శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించడం వైసీపీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని ఆయన ఆదివారం మీడియా సమావేశంలో మండిపడ్డారు. జగన్‌రెడ్డితో పాటు వైసీపీ నేతలపై ఉన్న క్రిమినల్ కేసుల నుంచి ప్రజల దృష్టిని మరల్చేందుకే ఈ డ్రామా ఆడుతున్నారని పల్లా ఆరోపించారు. అక్రమాస్తుల కేసులో జగన్‌రెడ్డి 16 నెలల పాటు జైలులో ఉన్న విషయాన్ని,

- మిగతా 2లో



### ప్రజాస్వామ్యంపై మీరు నీతులు చెప్పడమా?: జగన్‌కు అచ్చెన్నాయుడు కౌంటర్

- జగన్‌పై మంత్రి అచ్చెన్నాయుడు విమర్శలు
- 2021 స్థానిక ఎన్నికల్లో జరిగిన దాడులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్
- నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పదవీకాలం తగ్గింపు ఆర్డినెన్స్‌ను గుర్తు చేసిన మంత్రి
- బెదిరింపుల వల్లే నాడు ఎన్నికలను బహిష్కరించాల్సి వచ్చిందని వెల్లడి
- ఎన్నికల హింసపై నిష్పాక్షిక విచారణ జరిపిస్తామని హామీ

2లో

## మున్సిపల్ ఎన్నికలు: వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

- స్థానిక ఎన్నికల నామినేషన్ల గడువు విషయంలో వైసీపీకి చుక్కెదురు
- గడువు ముగియడంతో పిటిషన్ నిరర్థకమని తేల్చిచెప్పిన న్యాయస్థానం
- నామినేషన్ల తొలిరోజు హింసాత్మకం
- అధికార పార్టీ నేతలు అడ్డుకుంటున్నారని వైసీపీ ఆరోపణలు
- ఘర్షణల నేపథ్యంలో ఎంపీ మిథున్ రెడ్డి సహా 70 మందిపై కేసులు

- మిగతా 2లో





## ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు.. 143 ఏళ్ల చారిత్రక భవనానికి నిప్పు

- ఫ్రాన్స్‌లో హింసాత్మకంగా మారిన జీవన వ్యయ నిరసనలు
- 143 ఏళ్ల నాటి లిమోజెస్ టౌన్ హాల్ భవనాన్ని దగ్ధం చేసిన ఆందోళనకారులు
- దేశవ్యాప్తంగా 1200 మంది అరెస్ట్, 150 మంది పోలీసులకు గాయాలు
- వలస విధానాలే హింసకు కారణమంటూ అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ వ్యాఖ్య
- హింసకు తావులేదంటూ ఖండించిన ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్

- మిగతా 2లో



## బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ లక్ష్యంగా కాల్పులు

పెన్ పవర్ డెస్క్:బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ వాహనంపై కాల్పులు జరిగాయి. ఆదివారం సాయంత్రం ఆయన ముంబయిలోని జుహు ప్రాంతంలో కారులో వెళ్తుండగా గుర్తు తెలియని వ్యక్తులు ఈ దారుణానికి తెగబడ్డారు. బైక్‌పై వచ్చిన ముగ్గురు దుండగులు

- మిగతా 2లో

## వలసలే ఫ్రాన్స్‌లో అల్లర్లకు కారణం.. తక్షణమే బోర్డర్స్ క్లోజ్ చేయండి



పెన్ పవర్ డెస్క్: ఫ్రాన్స్‌లో తీవ్రరూపం దాల్చిన అల్లర్లపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో నిరసనలు, అల్లర్లకు అనియంత్రిత వలసలే కారణమని పేర్కొన్నారు. ఇతర దేశాల నుంచి ఫ్రాన్స్‌కు వచ్చిన వలసదారులు తమ హృదయాల్లో ద్వేషాన్ని నింపుకుని ఒకప్పుడు ఎంతో గొప్పగా ఉన్న దేశాన్ని నాశనం చేస్తున్నారని ఆరోపించారు. ఫ్రాన్స్ తక్షణమే తన సరిహద్దులను మూసివేసి వలసలను అదుపు చేయాలని సూచించారు.

- మిగతా 2లో

## విదేశీ సంస్థలకు రహస్య సమాచారం.. పోలీసుల అదుపులో ఆర్మీ అధికారి భార్య



- మిగతా 2లో

## రష్యాపైకి 1,000కిపైగా డ్రోన్లు.. మంటల్లో ఇంధన టెర్మినల్

రష్యాపై ఉక్రెయిన్ భారీస్థాయిలో విరుచుకుపడింది. ఏకకాలంలో వెయ్యికిపైగా డ్రోన్లను ప్రయోగించింది. ఉక్రెయిన్ జరిపిన అతిపెద్ద వైమానిక దాడుల్లో ఇది ఒకటి. ఈ డ్రోన్ల దాడిలో సెయింట్ పీటర్స్‌బర్గ్‌లోని ఓ ఇంధన టెర్మినల్

- మిగతా 2లో





## భారత్ విషయంలో ఆ రోజు హద్దులు దాటి మాట్లాడాను

- మిగతా 2లో

## ఎడిటర్ వ్యూ

# ప్రజాస్వామ్యాన్ని కాపాడండి..

- మొదటి పేజీ తరువాయి

మాట్లాడుతూ, రాష్ట్రంలో ఇంతటి అప్రజాస్వామిక వాతావరణాన్ని తానెప్పుడూ చూడలేదని అన్నారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం కేంద్ర బలగాల పర్యవేక్షణలో, సీసీటీవీ కెమెరాల నిఘాలో జరిపేలా చూడాలని గవర్నర్‌ను కోరినట్లు తెలిపారు. వైసీపీ అభ్యర్థులను నామినేషన్ కేంద్రాల్లోకి వెళ్లకుండా అడ్డుకుంటున్నారని, అదే సమయంలో టీడీపీ మద్దతుదారులను లోపలికి అనుమతించి దాడులు చేయిస్తున్నారని గవర్నర్‌కు వివరించినట్లు చెప్పారు. ఈ అరాచకాలకు పోలీసులు కూడా అధికారపక్షానికే మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపించారు.

రాష్ట్రంలోని 8 ప్రాంతాల్లో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని, మరో 19 చోట్ల కేవలం 36 శాతం నామినేషన్లు మాత్రమే దాఖలయ్యాయని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇంకో 8 ప్రాంతాల్లో వైసీపీ అభ్యర్థుల నామినేషన్ పత్రాలను చించివేశారని తెలిపారు. పులివెందులలో 36 వార్డులకు గాను కేవలం 19 నామినేషన్లు మాత్రమే దాఖలు కావడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోందన్నారు. నామినేషన్ కేంద్రాల వద్ద వైసీపీ ఎంపీలు అవినాశ్ రెడ్డి, మిథున్ రెడ్డి, గురుమూర్తి పట్ల వ్యవహరించిన తీరు, అభ్యర్థులపై పోలీసుల కాల్పులు, తప్పుడు కేసులు బనాయించడం వంటి అంశాలను కూడా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు.

క్రియాశీలకంగా ఉన్న వైసీపీ కార్యకర్తలను భయపెట్టేందుకు బైండోవర్ కేసుల కుట్ర జరుగుతోందని జగన్ ఆరోపించారు. "ఓటమి భయంతోనే చంద్రబాబు ఇలాంటి అప్రజాస్వామిక చర్యలకు పాల్పడుతున్నారు. పోటీ చేయాలనుకునేవారికి అవకాశం ఇవ్వకపోవడం ప్రజాస్వామ్యానికి మాయని మచ్చ. దీనిపై న్యాయపరమైన మార్గాలతో సహా అన్ని అవకాశాలను అన్వేషిస్తాం" అని స్పష్టం చేశారు. పార్టీ శ్రేణులు ధైర్యంగా పోరాడాలని, త్వరలోనే పరిస్థితులు మారతాయని ఆయన పిలుపునిచ్చారు.

**ఈసీల నియామకంపై తప్పుచేశాం: పశ్చాత్తాపం వ్యక్తం చేసిన జగన్**

కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ (సీఈసీ), ఇతర కమిషనర్ల నియామకం కోసం కేంద్ర ప్రభుత్వం 2023లో తీసుకొచ్చిన చట్టానికి అప్పట్లో మద్దతివ్వడం తాము చేసిన పెద్ద తప్పిదమని, అందుకు ఇప్పుడు చింతిస్తున్నామని జగన్ విచారం వ్యక్తం చేశారు. అధికారంలో ఉన్న పార్టీయే ఎన్నికల కమిషనర్లను నియమించే ప్రక్రియను నియంత్రించకూడదని, ఈ విధానంపై ఇప్పుడు పశ్చాత్తాపం చెందుతున్నామని ఆయన అన్నారు. అంతకుముందు ఎస్ఈసీ అనిల్ పునేఠాను కలిసిన అనంతరం మీడియాతో మాట్లాడుతూ జగన్ ఈ కీలక వ్యాఖ్యలు చేశారు.

కేంద్రంలో అయినా, రాష్ట్రంలో అయినా ఎన్నికల కమిషనర్లను అధికార పార్టీ నామినేట్ చేయకూడదని జగన్ స్పష్టం చేశారు. "గతంలో కేంద్రంలో అధికార పార్టీయే ఎన్నికల కమిషనర్‌ను నామినేట్ చేసే విధానానికి వైసీపీ మద్దతు ఇచ్చింది. కానీ ఆ రోజు మేము చేసిన తప్పుకు ఇప్పుడు బాధపడుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు. "పరీక్ష రాసే విద్యార్థే తనకు ఇన్విజిలేటర్‌ను నియమించుకున్నట్లుగా ఈ విధానం ఉంది. ఎంత నిజాయతీపరుడైన అధికారి అయినా, నియామకం నిష్పక్షపాతంగా జరగనప్పుడు విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని జగన్ అభిప్రాయపడ్డారు.

ప్రస్తుత నియామక పద్ధతిలో లోపాలున్నాయని జగన్ వివరించారు. ఈ విధానంలో ప్రధానమంత్రి, ఆయన నామినేట్ చేసిన మరో మంత్రికి రెండు ఓట్లు, ప్రతిపక్ష నేతకు ఒక ఓటు ఉంటుందని, దీంతో ప్రభుత్వానికి అనుకూలమైన వ్యక్తే కమిషనర్‌గా నియమితులవుతారని తెలిపారు. ఈ వ్యవస్థలో ఉన్న లోపాన్ని తాము తప్పు చేసిన తర్వాతే గ్రహించామని అన్నారు. ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను కాపాడటానికి పాత పద్ధతినే పునరుద్ధరించాలని, భారత ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ), ప్రధానమంత్రి, ప్రతిపక్ష నేతతో కూడిన కమిటీ ద్వారానే ఈసీలను నియమించాలని ఆయన డిమాండ్ చేశారు. కమిటీలో సీజేఐ ఉండటం వల్ల నియామక ప్రక్రియ నిష్పక్షపాతంగా ఉంటుందని ఆయన అభిప్రాయపడ్డారు.

రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) నియామకంలో కూడా ఇదే తరహా సంస్కరణలు తీసుకురావాలని జగన్ కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబు లేదా టీడీపీ ప్రభుత్వం ఎస్ఈసీని నియమించకూడదని ఆయన స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయకుండా అధికార టీడీపీ కూటమి అడ్డుకుంటోందని ఆరోపిస్తూ, రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేఠాను కలిసి ఫిర్యాదు చేసిన అనంతరం జగన్ ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రస్తుత ఎస్ఈసీని ముఖ్యమంత్రి చంద్రబాబే నియమించారని, ఆయన ఆదేశాల మేరకే ఎస్ఈసీ పనిచేస్తున్నారని జగన్ ఆరోపించారు.

## వలసలే ఫ్రాన్స్‌లో అల్లర్లకు కారణం.. తక్షణమే బోర్డర్స్ క్లోజ్ చేయండి

- మొదటి పేజీ తరువాయి

విద్యార్థుల ఆందోళనతో మొదలై.. దేశవ్యాప్త ఉద్యమంగానిరసనలు, అల్లర్లతో ఫ్రాన్స్ అట్టుడికిపోతుంది. దేశంలో నిత్యవసరాల పెరుగుదల, పాఠశాలల్లో పరిస్థితులు దిగజారడం, విద్యా సదుపాయాల కొరత వంటి సమస్యలపై ప్రభుత్వానికి వ్యతిరేకంగా విద్యార్థులు, యువత పెద్ద ఎత్తున రోడ్డెక్కారు. ఒక ప్రాంతంలో ప్రారంభమైన నిరసనలు క్రమంగా దేశవ్యాప్తంగా విస్తరించాయి. జీవన వ్యయాలు పెరగడం, ప్రజా సేవల నాణ్యత తగ్గడం, ఆర్థిక ఇబ్బందులపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవడం లేదన్న అసంతృప్తితో కార్మిక సంఘాలు, ఇతర వర్గాలు కూడా ఉద్యమంలో చేరాయి.పారిస్?లో ప్రధాన ర్యాలీ ప్రశాంతంగానే సాగింది. కానీ పలుచోట్ల నిరసనకారులు ఆగ్రహానికి గురికావడంతో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. నిరసనకారులు వీధుల్లో నిప్పు పెట్టడంతో పాటు వాహనాలను, ప్రభుత్వ భవనాలను తగులబెట్టారు. ప్రముఖ ప్రాంతమైన ప్లాస్ ద లా రిపబ్లిక్ సమీపంలోనూ వాహనాలకు నిప్పంటించారు. అనంతరం పోలీసులకు, నిరసనకారులకు మధ్య ఘర్షణలు చోటుచేసుకున్నాయి. పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చేందుకు పోలీసులు టియర్ గ్యాస్, వాటర్ క్యానన్లను ప్రయోగించారు. పోలీసులు నిరసనకారులపైకి దూసుకెళ్లి లాఠీలతో కొడుతున్న దృశ్యాలు కూడా వెలుగులోకి వచ్చాయి.

**నిరసనలకు కారణం వలసలు కాదు**

ఫ్రాన్స్?లో అంతర్గత నిరసలు, అల్లర్లకు వలసలే కారణమని అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ పదే పదే చెబుతున్నారు. కానీ అల్లర్లపై ఫ్రాన్స్ ప్రభుత్వం, నిరసనకారుల వాదన మరోలా ఉంది. దేశంలో అల్లర్లకు వలసలు కారణం కాదని.. పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత, ఆర్థిక ఇబ్బందులు, నిత్యవసరాల పెరుగుదలే కారణమని ప్రభుత్వం, నిరసనకారులు చెబుతున్నారు. దేశంలో ప్రస్తుతం జరుగుతోన్న నిరసనలకు వలసలతో లేదా మరే ఇతర మతపరమైన అంశాలతో సంబంధం లేదని ఫ్రాన్స్ ప్రభుత్వం స్పష్టం చేసింది.

## భారత్ విషయంలో ఆ రోజు హద్దులు దాటి మాట్లాడాను: జేడీ వాన్స్

కాగ్నిజెంట్, ఇన్ఫోసిస్, టాటా, విప్రో, హెచ్‌సీఎల్, క్యాప్‌జెమిని కంపెనీలను పర్మ్ (పర్మినెంట్ లేబర్ సర్టిఫికేషన్ ప్రోగ్రామ్) నుంచి సస్పెండ్ చేసిన సందర్భంగా అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇటీవల తీవ్ర వ్యాఖ్యలు చేశారు. దీనిపై తాజాగా ఓ సమావేశంలో మాట్లాడుతూ పశ్చాత్తాపం వ్యక్తం చేశారు. "భారత్ విషయంలో ఆ రోజు నేను హద్దులు దాటి మాట్లాడాను. 'విదేశీ ఒప్పంద పనివాళ్లు' అని నేను వాడిన పదం సరైనది కాదు. ఎ-1దీ వీసాదారులను లక్ష్యంగా చేసుకోవాలనేది నా ఉద్దేశం కాదు" అని స్పష్టత ఇచ్చారు. "ఆ రోజున అమెరికా కంపెనీలు, వీసా వ్యవస్థ గురించి మాట్లాడాలనుకున్నాను. ఉద్యోగులు అమెరికాకు హెచ్ 1బీ వీసాపై వస్తారు. వారిని తీసుకున్న కంపెనీలు ఆ పనికి ప్రత్యామ్నాయ అమెరికన్ కార్మికుడు దొరకలేదని అంటున్నాయి. దీంతో స్థానికులకు అవకాశాలు దక్కడం లేదు. దేశంలో తరచుగా ఇదే జరుగుతోంది. అందుకే ఆ విధంగా మాట్లాడాల్సి వచ్చింది" అని వాన్స్ పేర్కొన్నారు.

**నాడు వాన్స్ ఏమన్నారంటే..?**

హెచ్ 1బీ వీసాలపై నియమించుకునే విదేశీ ఉద్యోగులను 'విదేశీ ఒప్పంద పనివాళ్లు'గా, ఆ ప్రోగ్రామ్‌ను ఉపయోగించుకునే కంపెనీలను 'వీసా మిల్లులు'గా వాన్స్ అభివర్ణించారు. ఆయన వ్యాఖ్యలపై భారత విదేశాంగ శాఖ తీవ్ర అభ్యంతరం తెలిపింది. నిపుణుల తరలింపుతో భారతీయులకు అవకాశాలు కల్పించడంతో పాటు అమెరికా కంపెనీల సంపదను కూడా పెంచుతోందని పేర్కొంది. ఆవిష్కరణలు, పరిశోధన, ఉత్పాదకత, పోటీతత్వం, ఉద్యోగకల్పన వంటి విషయాల్లో కంపెనీలకు అత్యాధునిక ప్రతిభ ఎంతో సహాయకారిగా ఉందని వ్యాఖ్యానించింది. ఈ విషయంపై వాన్స్ అనవసరంగా మాట్లాడారని అభిప్రాయపడింది.

## రష్యాపైకి 1,000కిపైగా డ్రోన్లు.. మంటల్లో ఇంధన టెర్మినల్

- మొదటి పేజీ తరువాయి

మంటల్లో చిక్కుకుపోయింది. రష్యా చమురు మౌలిక సదుపాయాలను కీవ్ లక్ష్యంగా చేసుకోవడాన్ని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విమర్శిస్తున్న తరుణంలోనే తాజా దాడులు జరగడం గమనార్హం. ఉక్రెయిన్ దాడుల్లో ఒకరు మృతి చెందగా.. మరో ఐదుగురు గాయపడినట్లు స్థానిక అధికారులు తెలిపారు. పీటర్స్‌బర్గ్ ఆయిల్ టెర్మినల్‌తోపాటు రూచి ఆయిల్ డిపోలో మంటలు చెలరేగాయని చెప్పారు. ఓజోన్ లాజిస్టిక్స్ కేంద్రం, వీకే డేటా సెంటర్‌పైనా దాడులు జరిగాయన్నారు. మొత్తం 1,015 ఉక్రెయిన్ డ్రోన్లను కూల్చేసినట్లు రష్యా రక్షణ శాఖ తెలిపింది. మరోవైపు.. ఉక్రెయిన్‌లోని జపోరిజియాపై రష్యా జరిపిన దాడుల్లో ఒక మహిళ ప్రాణాలు కోల్పోగా.. మరో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ట్రంప్ 'ఇంధన కాల్పుల విరమణ' ప్రకటించిన వారం రోజుల్లోనే తమ ఇంధన, చమురు, గ్యాస్ సదుపాయాలపై రష్యా 76 సార్లు దాడులకు తెగబడిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ ఆరోపించారు. విద్యుత్ బ్లాక్‌అవుట్ సృష్టించేందుకు మాస్కో యత్నిస్తోందని 'ఎక్స్' వేదికగా మండిపడ్డారు. ఆంక్షల సడలింపులు, ఒప్పందాలకు అనుగుణంగా రష్యా ఎటువంటి సానుకూల చర్యలు తీసుకోవడం లేదనే వాస్తవాన్ని అమెరికా గుర్తించాలన్నారు.

## మున్సిపల్ ఎన్నికలు: వైసీపీ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియపై నెలకొన్న రాజకీయ వేడి నేపథ్యంలో, వైసీపీకి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. నామినేషన్ల దాఖలుకు గడువును పొడిగించాలని కోరుతూ వైసీపీ దాఖలు చేసిన హౌస్ మోషన్ పిటిషన్‌ను ఉన్నత న్యాయస్థానం తిరస్కరించింది.

వివరాల్లోకి వెళితే, నామినేషన్ల స్వీకరణకు నిర్దేశించిన గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అందువల్ల ఈ పిటిషన్ విచారణకు అర్హత కోల్పోయిందని (నిరర్థకం) హైకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ఎన్నికల నోటిఫికేషన్ జారీ అయిన తర్వాత తాము సాధారణంగా జోక్యం చేసుకోబోమని ఈ సందర్భంగా కోర్టు వ్యాఖ్యానించింది. దీంతో నామినేషన్ల గడువు పొడిగింపు కోసం వైసీపీ చేసిన ప్రయత్నం విఫలమైంది.

మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల తొలి రోజైన శుక్రవారం పుంగనూరులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య తీవ్ర ఘర్షణలు జరిగాయి. ఈ ఘటనలకు సంబంధించి రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డితో పాటు సుమారు 70 మందిపై పోలీసులు కేసులు నమోదు చేశారు. శాంతిభద్రతల దృష్ట్యా, సీనియర్ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎంపీ మిథున్ రెడ్డి పుంగనూరు పట్టణంలోకి ప్రవేశించకుండా పోలీసులు నోటీసులు కూడా జారీ చేశారు. ఈ పరిణామాలపై స్పందించిన ఎంపీ మిథున్ రెడ్డి, అధికార పార్టీ ఎన్ని అడ్డంకులు సృష్టించినా వెనక్కి తగ్గేది లేదని, అభ్యర్థుల హక్కుల కోసం న్యాయపోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

## ఫ్రాన్స్‌లో హింసాత్మక నిరసనలు.. 143 ఏళ్ల చారిత్రక భవనానికి నిప్పు

ఫ్రాన్స్‌లో పెరుగుతున్న జీవన వ్యయానికి వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారి తీవ్ర ఉద్రిక్తతకు దారితీశాయి. ఈ ఆందోళనల్లో భాగంగా 143 ఏళ్ల నాటి చారిత్రక లిమోజెస్ టౌన్ హాల్ భవనానికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. ఈ ఘటనలో భవనం చాలా వరకు ధ్వంసమైంది.

ఈ భవనానికి 1873లో నిర్మాణం ప్రారంభం కాగా, 1883లో అధికారికంగా ప్రారంభించడం జరిగింది. ఈ భవనం ఫ్రాన్స్‌లో చారిత్రక కట్టడంగా గుర్తింపు పొందింది. ముసుగులు ధరించిన కొందరు ఆందోళనకారులు ఈ ఘాతుకానికి పాల్పడినట్లు అధికారులు తెలిపారు. మంటల కారణంగా భవనం పైకప్పు పూర్తిగా కూలిపోయిందని, బయటి భాగంలో మూడింట రెండొంతులు నాశనమైందని వెల్లడించారు. ఇది దేశ వారసత్వ సంపదకు జరిగిన ఘోర విపత్తు అని స్థానిక ప్రిఫెక్ట్ మారిస్ బరేట్ ఆవేదన వ్యక్తం చేశారు. దుండగులు ఉద్దేశపూర్వకంగానే ఈ దాడికి పాల్పడ్డారని ఆయన పేర్కొన్నారు.

దేశంలో పెరుగుతున్న జీవన వ్యయం, పాఠశాలల్లో పరిస్థితులకు వ్యతిరేకంగా లక్షలాది మంది మొదట శాంతియుతంగా ప్రదర్శనలు చేపట్టారు. అయితే, పారిస్‌తో పాటు మార్సెల్, లియోన్, లిల్లే వంటి నగరాల్లోనూ ఈ నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఆందోళనకారులు లూటీలకు, దహనకాండలకు పాల్పడ్డారు.

ఈ ఘటనల్లో దేశవ్యాప్తంగా సుమారు 1200 మందిని అదుపులోకి తీసుకున్నామని, 150 మందికి పైగా పోలీసులు గాయపడ్డారని ఫ్రెంచ్ అధికారులు తెలిపారు. ఈ హింసను ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ తీవ్రంగా ఖండించారు. "మన గణతంత్రంలో హింసకు తావులేదు" అని ఆయన స్పష్టం చేశారు. ఈ ఘటనపై అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పందిస్తూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫ్రాన్స్‌లో నెలకొన్న అశాంతికి వలస విధానాలే కారణమని ఆయన ఆరోపించారు. "వైవిధ్యం, కరుణ పేరుతో పాశ్చాత్య ఉదారవాదులు మూడో ప్రపంచ దేశాలను ఫ్రాన్స్ వంటి దేశాల్లోకి దిగుమతి చేసుకున్నారు. కానీ, వారిని కలుపుకుపోవడం వంటి ప్రాథమిక ప్రశ్నలను విస్మరించారు" అని వ్యాఖ్యానించారు.

మరిన్ని చారిత్రక కట్టడాలు కాలిపోకముందే ఫ్రాన్స్ ఈ ఆందోళనలను ఆపాలని, అమెరికాలో కాంగ్రెస్ డెమోక్రాట్లు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనని ఆయన హెచ్చరించారు.

## ప్రజల దృష్టి మళ్లించేందుకే రాష్ట్రపతి పాలన డిమాండ్

- మొదటి పేజీ తరువాయి

వివేకా హత్య కేసులో సీబీఐ ఎంపీ అవినాశ్‌రెడ్డిని అరెస్టు చేయడానికి వచ్చినప్పుడు 'గొడ్డలిపార్టీ' వ్యవహరించిన తీరును ప్రజలు ఇంకా మర్చిపోలేదని గుర్తుచేశారు. తమపై ఉన్న ఆరోపణలకు సమాధానం చెప్పకుండా, రాష్ట్రపతి పాలన అంటూ కొత్త నాటకానికి తెరతీయడం రాజకీయ కపటత్వమని దుయ్యబట్టారు. గత ఎన్నికల సమయంలో వైసీపీ వ్యవహరించిన తీరును ప్రజలు చూశారని, ఇప్పుడు కూడా అదే తరహాలో వివాదాలు సృష్టించి ఆ నెపాన్ని ప్రభుత్వంపై నెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ఉద్రిక్తతలు పెంచే ప్రయత్నాలను సహించేది లేదని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే ముందు, గత ఐదేళ్ల తమ పాలనలో వ్యవహరించిన తీరుపై వైసీపీ ఆత్మపరిశీలన చేసుకోవాలని హితవు పలికారు. రాష్ట్రంలో స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్డీయే కూటమి ప్రభుత్వం కట్టుబడి

ఉందని పల్లా శ్రీనివాసరావు స్పష్టం చేశారు. ప్రతి అభ్యర్థి ఎలాంటి ఆటంకాలు లేకుండా నామినేషన్ వేసేలా, ప్రతి ఓటరు భయం లేకుండా ఓటు హక్కు వినియోగించుకునేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికల ప్రక్రియకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. వైసీపీ రెచ్చగొట్టే ప్రకటనలను నమ్మవద్దని, వాస్తవాలను గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## ప్రజాస్వామ్యంపై మీరు నీతులు చెప్పడమా?: జగన్‌కు అచ్చెన్నాయుడు కౌంటర్

ప్రజాస్వామ్యం గురించి నేడు మాట్లాడుతున్న జగన్, వారి హయాంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల అరాచకాలకు ముందుగా సమాధానం చెప్పాలని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సోషల్ మీడియాలో స్పందిస్తూ.. వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రతిపక్షాలపై జరిగిన దాడులను, ప్రజాస్వామ్య ఉల్లంఘనలను గుర్తు చేస్తూ జగన్‌పై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు.

"నేడు ప్రజాస్వామ్యం గురించి, రాజ్యాంగం గురించి మాట్లాడుతున్న జగన్ గారిని నేను ఒకటే సూటిగా ప్రశ్నిస్తున్నాను. 2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో మీరు, మీ ప్రభుత్వం చేసిన అరాచకాలకు ముందు సమాధానం చెప్పండి. ఆ తర్వాతే ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే హక్కు మీకు ఉంటుంది.

ఆనాడు మాచర్లలో టీడీపీ నేతలు బోండా ఉమ, బుద్ధా వెంకన్నల వాహనంపై మీ పార్టీ శ్రేణులు దాడి చేసినప్పుడు మీకు ప్రజాస్వామ్యం గుర్తుకురాలేదా? పుంగనూరులో జనసేన అభ్యర్థి నామినేషన్ పత్రాలు చించివేసినప్పుడు రాజ్యాంగం ఏమైంది? మీ ఐదేళ్ల పాలనలో టీడీపీ, జనసేన అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయకుండా అడ్డుకున్నారని వచ్చిన వేలాది ఫిర్యాదులకు మీ దగ్గర సమాధానం ఉందా? వీటన్నిటికీ జవాబు చెప్పకుండా ఈరోజు మీరు నీతులు చెప్పడం విడ్డూరంగా ఉంది.

ఇప్పుడు ఎన్నికల సంఘం స్వతంత్రత గురించి మాట్లాడుతున్నారు కదా? మరి నాడు రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌గా ఉన్న నిమ్మగడ్డ రమేశ్ కుమార్ పదవీకాలాన్ని తగ్గిస్తూ ఆర్డినెన్స్ ఎందుకు తీసుకొచ్చారు? ఆ చర్యను హైకోర్టు తప్పుబడుతూ కొట్టివేసిన విషయం మర్చిపోయారా? మీ హయాంలో బెదిరింపులు, బలవంతపు ఉపసంహరణల ద్వారా ఏకగ్రీవాలు చేసుకున్నప్పుడు ప్రజాస్వామ్యం ఏమైందో చెప్పాలి.మీ పార్టీ నాయకుల దాడులు, బెదిరింపులతో మా కార్యకర్తల ప్రాణాలు కాపాడుకోవడమే గగనమైంది. అందుకే, తప్పనిసరి పరిస్థితుల్లో మేము స్థానిక సంస్థల ఎన్నికలను బహిష్కరించాల్సి వచ్చింది. ఈ విషయం మీరు మర్చిపోయినా, ప్రజలు మర్చిపోలేదు.

మిథున్‌రెడ్డి ఘటనతో సహా అన్ని ఎన్నికల హింసాత్మక ఘటనలపై నిష్పాక్షిక దర్యాప్తు జరగాలని మేము డిమాండ్ చేస్తున్నాం. తప్పు ఎవరు చేసినా చట్టం ముందు అందరూ సమానమే. చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరిస్తున్నాను" అని స్పష్టం చేశారు.

## ఏపీలో మున్సిపల్ ఎన్నికలు.. ముగిసిన నామినేషన్ల గడువు

- మొదటి పేజీ తరువాయి

షెడ్యూల్ ప్రకారం, (అక్టోబర్ 19) నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. అక్టోబర్ 21 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు విధించారు. ఉపసంహరణల గడువు ముగిసిన తర్వాత బరిలో నిలిచే తుది అభ్యర్థులపై స్పష్టత రానుంది. అక్టోబర్ 28న పోలింగ్ జరగనుండగా, అక్టోబర్ 30న ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను వెల్లడిస్తారు.

## నామినేషన్ల గడువు ముగుస్తోంది.. వెంటనే ఈసీ జోక్యం చేసుకోవాలి: జగన్

స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియలో అధికార తెలుగుదేశం పార్టీ దౌర్జన్యాలకు పాల్పడుతోందని ఆరోపిస్తూ వైసీపీ అధినేత జగన్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ చంద్ర పునేఠాకు ఫిర్యాదు చేశారు. ఆదివారం ఆయన ఎస్ఈసీ కార్యాలయానికి వెళ్లి ఈ మేరకు ఒక వినతిపత్రం సమర్పించారు. రాష్ట్రంలోని చాలా ప్రాంతాల్లో తమ పార్టీ అభ్యర్థులను నామినేషన్లు కూడా వేయనివ్వకుండా టీడీపీ నేతలు, కార్యకర్తలు భౌతికంగా అడ్డుకుంటున్నారని జగన్ ఆరోపించారు. కొన్నిచోట్ల రిటర్నింగ్ అధికారులు ఉద్దేశపూర్వకంగానే నామినేషన్ పత్రాలు స్వీకరించడానికి నిరాకరిస్తున్నారని తెలిపారు. ఈ దౌర్జన్యాలకు పాల్పడుతున్న టీడీపీ గూండాలకు పోలీసులే పూర్తిస్థాయిలో సహకారం అందిస్తున్నారని జగన్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు.

నేటితో మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగుస్తున్న నేపథ్యంలో ఈసీ తక్షణమే జోక్యం చేసుకోవాలని కోరారు. నామినేషన్ల ప్రక్రియ సజావుగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో జరిగేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. క్షేత్రస్థాయిలో పనిచేస్తున్న రిటర్నింగ్ అధికారులు, పోలీసులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని జగన్ ఎన్నికల కమిషనర్‌ను కోరారు.

## విదేశీ సంస్థలకు రహస్య సమాచారం.. పోలీసుల అదుపులో ఆర్మీఅధికారి భార్య

ఇంటర్నెట్ డెస్క్: విదేశీ గూఢచర్య సంస్థలకు దేశ రక్షణకు సంబంధించిన సున్నితమైన సమాచారం చేరవేస్తున్నారనే ఆరోపణలతో.. ఆర్మీ అధికారి భార్యను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దేశ భద్రతపై ప్రత్యక్ష ప్రభావం చూపే సున్నితమైన పత్రాలు, ఫొటోలు, ఎలక్ట్రానిక్ డేటాను రహస్యంగా సేకరించడం, బదిలీ చేయడం వంటి విషయాల్లో విదేశీ ఏజెంట్లకు సహకరిస్తున్నట్లు నిఘా వర్గాల సమాచారం అందినట్లు తెలిపారు. వారు వెల్లడించిన వివరాల ప్రకారం..పరిశోధన సంబంధిత కార్యకలాపాలను ఆర్మీ అధికారి పర్యవేక్షించేవారు. ఆయన భార్యకు కొన్ని నెలల క్రితం.. సోషల్ మీడియాలో పలువురు వ్యక్తులు పరిచయం అయ్యారు. వారు తమను తాము విద్యావేత్తలుగా చెప్పుకొన్నారు. వ్యాసాలను ప్రచురిస్తామని నమ్మించి రక్షణ అంశాలపై వ్యాసాలు రాయించారు. ఎటువంటి అనుమానం రాకుండా ఉండేందుకు మొదట పర్యావరణం, భౌగోళిక రాజకీయాలకు సంబంధించిన అంశాలపై వ్యాసాలు రాయిస్తూ.. క్రమంగా రక్షణ రంగానికి సంబంధించిన విషయాల వైపు మళ్లించారు. ఈ విషయం తెలియని మహిళ వారిని నిజమైన విద్యావేత్తలుగా నమ్మి.. వారి ఉచ్చులో పడిపోయింది. రక్షణ, ఆయుధ వ్యవస్థలపై వ్యాసాలతో పాటు కీలక సైనిక స్థావరాల ఫొటోలు, వీడియోలు వాటిలో పొందుపరిచింది. రక్షణ రంగానికి సంబంధించిన వివరాలను కూడా ఆమె వారికి చేరవేసిందా అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు.

## బాలీవుడ్ నటుడు టైగర్ ష్రాఫ్ లక్ష్యంగా కాల్పులు

- మొదటి పేజీ తరువాయి

తుపాకీతో వరుసగా కాల్పులు జరిపారు. టైగర్ ష్రాఫ్ సురక్షితంగా బయటపడ్డారు. కారు డ్రైవర్‌తోపాటు ఓ ఆటో డ్రైవర్‌కు గాయాలైనట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై జుహు పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది.ఈ ఘటనకు బాధ్యులు ఎవరు? ఎందుకు చేశారు? అన్న వివరాలు తెలియాల్సి ఉంది. అయితే.. ఈ కాల్పులకు తామే బాధ్యులమని లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్‌కు చెందిన అనిల్ పండిత్, హర్మన్ సంధు అనే గ్యాంగ్‌స్టర్ల పేరిట సోషల్ మీడియాలో పోస్టులు చక్కర్లు కొడుతున్నాయి. సల్మాన్ ఖాన్‌తో కలిసి పనిచేసే విషయంలో తమ గ్యాంగ్ హెచ్చరికలను పట్టించుకోనందుకే టైగర్ ష్రాఫ్‌ను లక్ష్యంగా చేసుకున్నట్లు వారు పేర్కొన్నారని జాతీయ మీడియాలో కథనాలు వచ్చాయి.మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడణవీస్ ముంబయి పోలీస్ కమిషనర్‌కు ఫోన్ చేసి కాల్పుల ఘటనపై వివరాలు ఆరా తీశారు. ఈ కేసులో దర్యాప్తు ముమ్మరం చేసి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీని ఆదేశించినట్లు ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. మరోవైపు.. నిందితుల కోసం పోలీసులు విస్తృతంగా గాలిస్తున్నారు. సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. ఈ ఘటనను వివిధ కోణాల్లో దర్యాప్తు చేసేందుకు 15 బృందాలను ఏర్పాటు చేసినట్లు పోలీసులు పేర్కొన్నారు.

# నెల్లూరు నగర రూపురేఖలు మార్చడమే లక్ష్యం!

**- ఆరు సంక్షేమ పథకాలతో మేనిఫెస్టో.. స్వతంత్ర మేయర్ అభ్యర్థిగా ఎన్. జయశ్రీ**

**- పార్టీల పాలన చూశాం.. ఇక ప్రజల పాలన చూద్దాం!**

**నెల్లూరు: (పెన్ పవర్ బ్యూరో ):**

నగర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ఆరు సంక్షేమ పథకాలతో మేనిఫెస్టో రూపొందించి ప్రజల ముందుకు రావాలనే సంకల్పంతో స్వతంత్ర మేయర్ అభ్యర్థిగా ఎన్. జయశ్రీ ముందుకు సాగుతున్నారు. నగర రూపురేఖలను మార్చి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా అభివృద్ధి సాధించడమే తన లక్ష్యమని ఆమె పేర్కొంటున్నారు.




"ఉద్యమాల గడ్డ.. నెల్లూరు బిడ్డ" అనే నినాదంతో ప్రజల మద్దతు కోరుతున్నారు. పార్టీల పాలనకు భిన్నంగా ప్రజల భాగస్వామ్యంతో నగర అభివృద్ధికి కృషి చేయాలనే సందేశాన్ని ప్రజల్లోకి తీసుకెళు న్నారు. నగర ప్రజల సమస్యలకు ప్రాధాన్యమిస్తూ సంక్షేమం, అభివృద్ధికి పెద్దపీట వేయాలన్నదే తన ఆశయమని వెల్లడిస్తున్నారు.

నెల్లూరు నగర అభివృద్ధిలో ప్రజలే భాగస్వాములు కావాలని, స్వతంత్ర అభ్యర్థిగా ఎన్. జయశ్రీకి మద్దతు ఇవ్వాలని ఆమె ప్రచార సందేశం ద్వారా కోరుతున్నారు.

# గాజు గ్లాసుకు మన ఓటు.. అభివృద్ధికి తొలి మెట్టు!

**నెల్లూరు (పెన్ పవర్ బ్యూరో ):**

నెల్లూరు నగరంలోని ఆదిత్యనగర్, రాంజీనగర్ ప్రాంతాల్లో 21వ డివిజన్ కూటమి అభ్యర్థి, జనసేన నాయకురాలు విజయలక్ష్మి గునుకుల కి మద్దతుగా జనసేన నాయకులు కిషోర్ గునుకుల,జనసైనికుల్ని వీరమహిళలు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రతి గడపకు వెళ్లి, కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ,

గత ఐదేళ్ల వైసీపీ పాలనలో నిలిచిపోయిన అభివృద్ధికి భిన్నంగా, కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్ర సంక్షేమం, నగరాభివృద్ధికి ప్రాధాన్యత లభిస్తోందని పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రి శ్రీ



పవన్ కళ్యాణ్ గారి ప్రజాహిత ఆలోచనలు, కూటమి ప్రభుత్వ సమష్టి కృషితో ప్రజలకు మెరుగైన పాలన, స్థానిక సమస్యలకు పరిష్కారం అందించడమే లక్ష్యమని తెలిపారు.

ఈ ప్రచార కార్యక్రమంలో జనసేన నాయకులు కిషోర్ గునుకుల, వీరమహిళ విజయలక్ష్మి,



ప్రశాంత్ గౌడ్,నరహరి,రాజేష్,పవన్, దార్ల నాగేంద్ర బాలు, కృష్ణమోహన్ రెడ్డి, ప్రవల్లిక, విజయ, సుప్రియ,కృష్ణవేణి,శ్రీ లక్ష్మి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురికి గాయాలు

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

తేదీ 18.01.2026న మధ్యాహ్నం సుమారు 01:30 గంటల సమయంలో దసరా పండుగ సందర్భంగా తల్లపల్లి వంశీ తన భార్య వాణి, ఇద్దరు చిన్నారులైన మన్విష్, యుగ్విష్‌లతో కలిసి TS08EH2661 నంబర్ గల ద్విచక్ర వాహనంపై బంధువుల ఇంటికి వెళ్తూ ఆటోనగర్, డీర్ పార్క్ ఎదురుగా చేరుకున్నారు. అదే సమయంలో AP10AL9116 నంబర్ గల కారు డ్రైవర్ నిర్లక్ష్యంగా, అతివేగంగా వాహనం నడిపి వెనుక నుంచి వారి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో వంశీకి ఎడమ తొడ ఎముక విరగడంతో పాటు చేతులు, ముఖంపై రక్తగాయాలు అయ్యాయి. అతని భార్య వాణికి ఎడమ పక్కటెముకల భాగంలో మరియు ఇతర శరీర భాగాల్లో గాయాలయ్యాయి. వారి



కుమారుడు మన్విష్ కుడి కంటికి రక్తగాయం కాగా, మరో కుమారుడు యుగ్విష్ తల, ముక్కు భాగాల్లో గాయాలయ్యాయి. క్షతగాత్రులను 108 అంబులెన్స్ ద్వారా సమీపంలోని శ్రేయాస్ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స నిమిత్తం ఎల్.బి. నగర్‌లోని కామినేని ఆసుపత్రికి



తరలించారు. ప్రమాదానికి కారణమైన కారుశ్రీశీ డ్రైవర్ కట్ల నితిన్ గౌడ్ తోపాటు మరొఇద్దరు వ్యక్తులు ఉన్నట్లు ఫిర్యాదుదారుడు తెలిపాడు. ఈ ఘటనపై ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, తదుపరి చట్టపరమైన చర్యలు చేపడుతున్నారు.

# ఔత్సాహిక ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలకు యువతకు ఆహ్వానం:

## జిల్లా ఎస్పీ డాక్టర్ జి. వినీత్ IPS

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

**పోలీసుల త్యాగాలు, విధి నిర్వహణలో ప్రతిభను ప్రతిబింబించేలా చిత్రాలు, షార్ట్ ఫిలింలు రూపొందించాలి.**

శాంతిభద్రతల పరిరక్షణలో సమాజ రక్షణలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహిస్తూ వీరమరణం పొందిన అమర పోలీసుల త్యాగాలను స్మరించుకుంటూ అక్టోబర్ 21న నిర్వహించే పోలీస్ ఫ్లాగ్ డే సందర్భంగా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలిం పోటీలను నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ జి. $iTY IPS ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ పోటీల్లో భాగంగా పోలీసుల త్యాగాలు, సేవలు, విధి నిర్వహణలో చూపే ధైర్యసాహసాలు, సమాజ భద్రత కోసం చేపట్టే కార్యక్రమాలను ప్రతిబింబించే విధంగా ఫోటోగ్రఫీ, షార్ట్ ఫిలింలను రూపొందించాలని జిల్లా ఎస్పీ సూచించారు. జిల్లాలోని ఆసక్తి గల యువత, ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లు, షార్ట్ ఫిలిం రూపకర్తలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

పోటీల్లో పాల్గొనేవారు పోలీసులకు సంబంధించిన అంశాలపై తీసిన మూడు ఫోటోలను, మూడు నిమిషాలకు మించని నిడివి గల షార్ట్ ఫిలింను సమర్పించాలి. ఫోటోలు 10ఐ8 అంగుళాల సైజులో ఉండాలి. ఫోటోలు, షార్ట్ ఫిలింను తమ పూర్తి వివరాలతో పాటు పెన్‌డ్రైవ్‌లో పొందుపరిచి ఈ నెల 23వ తేదీ సాయంత్రంలోగా ఎస్పీ కార్యాలయంలో పోలీసు పిఆర్ఓ కు అందజేయాలని తెలిపారు.

జిల్లా స్థాయిలో ఎంపికైన మూడు ఉత్తమ షార్ట్ ఫిలింలు, ఫోటోలను రాష్ట్రస్థాయి పోటీలకు



పంపించడం జరుగుతుందని పేర్కొన్నారు. పోలీసుల సేవలు, త్యాగాలను సృజనాత్మకంగా ప్రజలకు తెలియజేసే ఈ పోటీల్లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎస్పీ కోరారు.

# సీఎం సొంత గ్రామంలో కొండారెడ్డిపల్లిలో పూర్తయిన అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో పలు అభివృద్ధి



కార్యక్రమాల ప్రారంభోత్సవం వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో ఇప్పటికే పూర్తయిన పలు అభివృద్ధి పనులను డీసీసీ అధ్యక్షులు, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఈరోజు ప్రారంభించారు.

ఈ సందర్భంగా గ్రామంలో నిర్మాణం పూర్తయిన పలు భవనాలతో పాటు నూతన బస్టాండ్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గ్రామ ప్రజలకు అందుబాటులోకి వచ్చిన ఈ వసతులతో ప్రజలకు మరింత సౌకర్యం కలగనుంది.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి సోదరులు కృష్ణారెడ్డి, వంగూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిమ్ముల రాజశేఖర్ రెడ్డి,మండల నాయకులు, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ అమ్మవారు

దేవీ నవరాత్రులు సందర్భంగా మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలంలోని యర్రబాలెం గ్రామంలో కనకదుర్గమ్మ అమ్మవారు శనివారం లక్ష్మీ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చింది. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పెన్ పవర్

## రాయలసీమ

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా । తిరుపతి । చిత్తూరు । వై.ఎస్.ఆర్. కడప

# ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక రద్దు కమిషనర్ వై.ఓ. నందన్:



**నెల్లూరు (పెన్ పవర్ బ్యూరో ):**

స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో, ఈ సోమవారం నుంచి స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి.జి.ఆర్.ఎస్.) కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ. నందన్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలియచేసారు.

నగర పాలక సంస్థ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు సంబంధించిన విధుల్లో అధికారులు, సిబ్బంది నిమగ్నమై ఉన్నందున, ప్రజల నుంచి వినతులు స్వీకరించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టే ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కమిషనర్ పేర్కొన్నారు. కావున ప్రజలు ఈ విషయాన్ని గమనించి, ఎన్నికల నిర్వహణకు సహకరించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# సీఐ జి ప్రసాద్ రావు ఎన్నికలపై అవగాహన సదస్సు.



**పెన్ పవర్ రొంపిచర్ల మండలం అక్టోబర్ 18**

రొంపిచర్ల మండల కేంద్రంలో నామినేషన్ వేసే కేంద్రాన్ని మరియు ఎలక్షన్ జరిగే భవనాలను సీఐ జి ప్రసాద్ రావు, ఎస్సై మధుసూదన్ సందర్శించి ధృవీకరించండి జరిగింది. గానుగచింత గ్రామంలో సచివాలయంలో ఎలక్షన్ పై అవగాహన కల్పించ.ఈ



సందర్భంగా సీఐ జి ప్రసాద్ రావు మాట్లాడుతూ, ఈ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. నామినేషన్ లోను ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలందరూ అప్రమత్తంగా సహకరించాలని కోరినారు.

# 26వ వార్డు టిడిపి అభ్యర్థిగా శ్రావణి



**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ ఆగస్టు 18.**

బుచ్చిరెడ్డిపాలెం

మున్సిపాలిటీలోని 20 వార్డు టిడిపి కౌన్సిలర్ అభ్యర్థిగా నిడిగుంట శ్రావణి ఆదివారం మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు. కూటమి ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలే తన విజయానికి సోపానాలవుతాయని, ఎన్నికలలో తనను గెలిపించి వార్డు అభివృద్ధికి సహకరించవలసిందిగా ఆమె కోరారు.

# జలదంకి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ అభ్యర్థి గాచేవూరు శశికళ ని ఖరారు...

**నెల్లూరు (పెన్ పవర్ బ్యూరో ):**

నెల్లూరు జిల్లా జలదంకి మండలం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ అభ్యర్థి గా మండలం లోని సోమవరప్పాడు మాజీ సర్పంచ్, పారిశ్రామికవేత్త చేవూరు శ్రీనివాసులరెడ్డి సతీమణి చేవూరు శశికళ ని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఖరారు చేసారు ఈ సందర్బంగా ప్రియతమ ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ తరుపున జలదంకి ఎంపీపీ అభ్యర్థి చేవూరు శశికళ గెలుపుకి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అందరూ ఒక్కటై అలుపెరుగక కృషి చేయాలని కోరారు.



# కన్యకా పరమేశ్వరి అమ్మవారిని దర్శించుకున్న కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

దేవీ నవరాత్రుల సందర్భంగా శ్రీకాళహస్తి బజార్ వీధిలోని శ్రీశ్రీశ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారిని మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి అల్లుడు కాటంరెడ్డి కౌశిక్ రెడ్డి, కుమార్తె కాటంరెడ్డి శ్రీపవిత్ర రెడ్డి బియ్యపు దర్శించుకున్నారు. వారికి జూలుగంటి మురళి, సురేంద్ర బాబు (చిట్టి) స్వాగతం పలికారు. దర్శనానంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆశీర్వచనం అందించి తీర్థప్రసాదాలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాజి శరవణ, ఆశ కిరణ్, పఠాన్ ఫరీద్, మధు రెడ్డి, మోహన్, భాను, డీకే, రాజా రాయల్, మానస తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. నేలమట్టమైన వరి పంట.

**- రాత్రికి రాత్రే తుడిచిపెట్టుకుపోయిన రైతు కష్టం.**

**- ఆదుకోవాలని ప్రభుత్వం, అధికారులకు విజ్ఞప్తి**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పినపాక మండల వ్యాప్తంగా శనివారం రాత్రి ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం బీభత్సం సృష్టించింది. ఆకస్మిక ఈదురుగాలులు, వర్షం కారణంగా మండలంలోని పలు గ్రామాలు, దిగువ ప్రాంతాల్లో రైతులు ఎంతో ఆశగా పెంచుకున్న వరి పంట తీవ్రంగా నష్టపోయింది. చేతికి వచ్చిన పంట నేలకొరగడంతో రైతులకు భారీగా ఆర్థిక నష్టం వాటిల్లింది. ఈదురుగాలుల ధాటికి వందలాది ఎకరాల్లో పిలకదశ నుంచి పొట్ట దశకు, అలాగే కోత దశకు వచ్చిన వరి పైర్లు పూర్తిగా నేలమట్టమయ్యాయి. వర్షపు నీరు చేన్లలో చేరడంతో పంట తడిసి ముద్దయి కుళ్ళిపోయే ప్రమాదం ఉందని రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# ఓటేరి కాలువ వీధిలో సమస్యల తిష్ట

**- ఇంటి పక్కనే సిమెంట్ రాళ్లు, చెత్తాచెదారం.. దుర్వాసనతో స్థానికుల ఇబ్బందులు**

**- మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికుల ఆవేదన.. సమస్యలను పరిష్కరించాలని విజ్ఞప్తి**





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**
శ్రీకాళహస్తి పట్టణంలోని ఓటేరి కాలువ వీధిలో పారిశుధ్య సమస్యలు స్థానిక ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయి. ఇళ్ల పక్కనే సిమెంట్ రాళ్లు, చెత్తాచెదారం పేరుకుపోవడం, కాలువపై సిమెంట్ పలకలు సక్రమంగా ఏర్పాటు చేయకపోవడంతో మురుగునీటి దుర్వాసన వెదజల్లుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇంటి పక్కనే సిమెంట్ రాళ్లు.. రాకపోకలకు ఇబ్బందులు!**
వీధిలోని ఇళ్ల పక్కన సిమెంట్ రాళ్లు అస్తవ్యస్తంగా పడివుండటంతో ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న కుటుంబాలు ప్రమాదాల పట్ల ఆందోళన చెందుతున్నాయి. రాళ్లను క్రమబద్ధీకరించి, పరిసరాలను శుభ్రం చేయాలని స్థానికులు కోరుతున్నారు.

**కాలువపై సిమెంట్ పలకలు సక్రమంగా లేక దుర్వాసన!**
మున్సిపాలిటీ పరిధిలోని కాలువపై సిమెంట్ పలకలు సక్రమంగా అమర్చకపోవడంతో మురుగునీటి నుంచి దుర్వాసన వస్తోందని స్థానికులు చెబుతున్నారు. దీనివల్ల పరిసరాల్లో నివసించే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, కాలువను శుభ్రం చేసి పలకలను సక్రమంగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

**రోడ్లపై చెట్లు.. వాహనదారులకు అవస్థలు!**
వీధిలో రాకపోకలకు ఇబ్బంది కలిగించేలా చెట్లు పెరగడం, రహదారి పరిసరాల్లో అస్తవ్యస్త పరిస్థితులు నెలకొనడం వల్ల ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చెట్లను క్రమబద్ధీకరించి, రహదారిని సురక్షితంగా ఉంచాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**సమస్యలపై మున్సిపాలిటీ అధికారులు స్పందించాలి!**
ఓటేరి కాలువ వీధిలో నెలకొన్న పారిశుధ్య సమస్యలను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి తక్షణ చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. పేరుకుపోయిన సిమెంట్ రాళ్లు, చెత్తాచెదారాన్ని తొలగించడంతో పాటు కాలువను శుభ్రం చేసి, సిమెంట్ పలకలను సక్రమంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

## అధర్మంపై ధర్మ విజయం.. భక్తులకు అభయప్రదాయిని శ్రీ కాలభైరవి దేవి
## శ్రీకాళహస్తిలో వైభవంగా శ్రీ కరిమారియమ్మ తల్లికి కాలభైరవి దేవి అలంకరణ



**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,అక్టోబర్ 18:**
శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు సందర్భంగా తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని బహుదూరపేట రాతి పని వారి వీధిలో కొలువై ఉన్న శ్రీ శ్రీ శ్రీ కరిమారియమ్మ తల్లికి శ్రీ కాలభైరవి దేవి అలంకరణను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.
అమ్మవారి దివ్య అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.

**దుష్టశక్తుల సంహారం.. ధర్మానికి విజయ సంకేతం**
దుష్టశక్తులను సంహరించి, ధర్మాన్ని పరిరక్షిస్తూ భక్తులకు అభయాన్ని ప్రసాదించే శ్రీ కాలభైరవి దేవి అమ్మవారి దివ్య స్వరూపం భక్తులకు ఆధ్యాత్మిక చైతన్యాన్ని అందించింది. అమ్మవారి అలంకరణను దర్శించుకున్న భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. జగజ్జనని కరుణాకటాక్షాలు తమ కుటుంబాలపై ఎల్లవేళలా ఉండాలని ప్రార్థించారు.

**సకల శుభాలు ప్రసాదించాలని ప్రత్యేక ప్రార్థనలు**
నవరాత్రుల అష్టమి పర్వదినం సందర్భంగా అమ్మవారి అనుగ్రహంతో ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు, అష్టైశ్వర్యాలు వెల్లివిరియాలని, ప్రజలందరూ సుఖశాంతులతో జీవించాలని భక్తులు మనస్ఫూర్తిగా ప్రార్థించారు.
అమ్మవారి దివ్య కృపతో ప్రజల జీవితాల్లో చీకట్లు తొలగి, సుఖసంతోషాల వెలుగులు నిండాలని భక్తులు ఆకాంక్షించారు.
ఈ సందర్భంగా అమ్మవారి సేవలో పాల్గొన్న భక్తులు ఆధ్యాత్మిక వాతావరణంలో నవరాత్రి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.

# జంగమ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశంలో కీలక నిర్ణయాలు



**- కార్తీక వనభోజనాల నిర్వహణకు నిర్ణయం**

**- 2027 మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉభయం నిర్వహణకు కార్యాచరణ**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్ ,అక్టోబర్ 18:**
శ్రీకాళహస్తి పట్టణంలోని జంగమ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశం ఆదివారం స్థానిక సంతమైదానంలోని గురుమందిరంలో నిర్వహించారు. సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

**కొత్తగా కమిటీలో నియామకాలు**
సంఘం కార్యకలాపాలను మరింత బలోపేతం చేసే దిశగా కమిటీలోకి కొత్తగా ఒకరిని సహ కార్యదర్శిగా, మరో ముగ్గురిని కమిటీ సభ్యులుగా నియమించుకోవాలని సమావేశంలో నిర్ణయించారు.

**కార్తీక వనభోజనాల నిర్వహణ**
సంఘం సభ్యుల మధ్య ఐక్యత, సోదరభావం పెంపొందించే లక్ష్యంతో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించాలని కార్యవర్గం నిర్ణయించింది.

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉభయం నిర్వహణకు నిర్ణయం**
శ్రీకాళహస్తీశ్వర స్వామివారి దేవస్థానంలో 2027లో జరగనున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీకాళహస్తి జంగమ సంక్షేమ సంఘం తరఫున ఉభయం నిర్వహించేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు.
ఈ సమావేశంలో సంఘం గౌరవ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు పాల్గొని సంఘ అభివృద్ధి, భవిష్యత్ కార్యక్రమాలపై చర్చించారు.

# ముగిసిన నామినేషన్ల పర్వం

## చివరి రోజు కావడంతో అభ్యర్థుల వెల్లువ అన్ని వార్డులకు నామినేషన్లు వేసిన అభ్యర్థులు





**- నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన పరిశీలకులు సదా భార్గవి**

**బుచ్చిరెడ్డిపాలెం పెన్ పవర్ అక్టోబర్ 18.**
బుచ్చిరెడ్డిపాలెం మున్సిపల్ కార్యాలయంలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను పరిశీలకులు సదా భార్గవి ఆదివారం పరిశీలించారు. నామినేషన్లకు చివరి రోజు కావడంతో నిబంధనల మేరకు నామినేషన్లు దాఖలు అయ్యేలా, నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.
అధికారులు తెలిపిన వివరాల మేరకు నామినేషన్ల ప్రక్రియకు చివరి రోజైన ఆదివారం చైర్ పర్సన్ పదవికి టిడిపి తరఫున నాలుగు నామినేషన్లు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరఫున రెండు నామినేషన్లు, కాంగ్రెస్ పార్టీ తరఫున ఒక నామినేషన్ దాఖలు అయినట్లు, అదేవిధంగా కౌన్సిలర్ పదవులకు టిడిపి తరఫున 48 నామినేషన్లు, కాంగ్రెస్ పార్టీ తరఫున 35 నామినేషన్లు, బిజెపి తరఫున నాలుగునామినేషన్లు, జనసేన పార్టీ తరఫున ఐదు నామినేషన్లు, ఇండిపెండెంట్ లుగా ఏడు నామినేషన్లు, సిపిఎం తరఫున ఒక నామినేషన్ దాఖలైనట్లు అధికారులు తెలిపారు. దీంతో మొత్తం చైర్మన్ పదవికి 9 నామినేషన్లు, కౌన్సిలర్ పదవులకు 130 నామినేషన్లు దాఖలైనట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన ఎన్నికల షెడ్యూల్ ప్రకారం నేడు ( సోమవారం) ఉదయం 11 గంటలకు నామినేషన్ల పరిశీలన కొనసాగుతుందన్నారు.

# రాష్ట్రస్థాయి మత్స్యకార సంక్షేమ సదస్సును విజయవంతం చేద్దాం

**- బీసీ కులాల ఐక్యతను చాటుదాం.. గంగపుత్ర గాంధీ పిలుపు**

**- శ్రీకాళహస్తిలో మత్స్యకార సంక్షేమ సమితి సన్నాహక సమావేశం.. నూతన అధ్యక్షుడికి ఘన సత్కారం**

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**
శ్రీకాళహస్తి పట్టణ మత్స్యకార సంక్షేమ సమితి నూతన అధ్యక్షుడు గంగపుత్ర గాంధీ ఆధ్వర్యంలో రాష్ట్రస్థాయి మత్స్యకార సంక్షేమ సమితి సదస్సు విజయవంతానికి సన్నాహక సమావేశం నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీ కావమ్మ గుడి ప్రాంగణంలో ఉన్న శ్రీరామ మందిరం వద్ద జరిగిన ఈ సమావేశంలో బెస్త సామాజిక వర్గ పెద్దలు, మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు పాల్గొని సదస్సు నిర్వహణపై చర్చించారు. ఈ నెల 28, 29 తేదీల్లో గంగా సదన్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి మత్స్యకార సంక్షేమ సమితి సదస్సును విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా మత్స్యకార సంఘాల సభ్యులు, నాయకులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు.



**బీసీ కులాల ఐక్యతే బలం!**
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కోటకొండ గోపాలరాజు, శ్రీకాళహస్తి అధ్యక్షుడు మన్నేపల్లి శ్రీనివాసులు.. నూతన అధ్యక్షుడు గంగపుత్ర గాంధీని శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బీసీ కులాలన్నీ ఐక్యంగా ముందుకు సాగుతూ తమ సామాజిక ఐక్యతను చాటాలని పిలుపునిచ్చారు. వివిధ బీసీ కులాల మధ్య పరస్పర సహకారం, సమన్వయం పెంపొందించుకోవడం ద్వారా సామాజికంగా మరింత బలోపేతం కావచ్చని పేర్కొన్నారు. మత్స్యకారుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ, సామాజిక అభివృద్ధి కోసం సంఘటితంగా కృషి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు.

**నూతన అధ్యక్షుడికి అభినందనలు**
అనంతరం గరిగపాటి రమేష్ బాబు, మొగరాల గణేష్ తదితరులు నూతన అధ్యక్షుడు గంగపుత్ర గాంధీని శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. నూతన కమిటీ ఆధ్వర్యంలో మత్స్యకార సంక్షేమ సమితి మరింత అభివృద్ధి చెందాలని, మత్స్యకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

**పలువురు నాయకుల పాల్గొనడం**
ఈ సమావేశంలో మత్స్యకార సంక్షేమ సమితి నాయకులు నెల్లూరు కన్నయ్య, బెట్టిం వెంకటేశ్వర్లు, మాదాసు నాగార్జున, కాత్రపల్లి బాలకృష్ణ, మోహన కృష్ణ, తుళ్లిపూడి ధనంజేయులు, మిఠాయి మురళి, సుధాకర్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.
మత్స్యకారుల సంక్షేమమే లక్ష్యంగా.. బీసీ కులాల ఐక్యతే బలంగా..రాష్ట్రస్థాయి సదస్సును విజయవంతం చేసేందుకు నాయకులు, సభ్యులు సమష్టిగా ముందుకు సాగాలని సమావేశంలో ఆకాంక్షించారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న హెల్పింగ్ స్వచ్ఛంద సంస్థ

**- 178 నెలలుగా నిరంతర సేవలు.. పేదలు, దివ్యాంగులకు అండగా మునీర్ బాషా**

**- త్వరలో దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు కల్పించే నూతన కార్యక్రమానికి శ్రీకారం**

**శ్రీకాళహస్తి,పెన్ పవర్,అక్టోబర్ 18:**
పేదలకు సేవ చేయడమే నిజమైన ధర్మమని చాటుతూ, నిరుపేదలు, దివ్యాంగులకు అండగా నిలుస్తోంది శ్రీకాళహస్తిలోని హెల్పింగ్ స్వచ్ఛంద సేవా సంస్థ. నగరి వీధిలో ఆదివారం సంస్థ ఆధ్వర్యంలో 178వ నెల సేవా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పేదలు, దివ్యాంగులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు.
ప్రతి నెలా క్రమం తప్పకుండా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలుస్తున్న సంస్థ సేవలను పలువురు అభినందిస్తున్నారు. కార్యక్రమంలో సంస్థ అధినేత మునీర్ బాషా, సంస్థ సభ్యులు పాల్గొని లబ్ధిదారులకు నిత్యావసర సరుకులను అందజేశారు.

**భగవంతుడు ఇచ్చిన దాంట్లో కొంతైనా పేదలకు సహాయం చేయాలి**



ఈ సందర్భంగా హెల్పింగ్ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత మునీర్ బాషా మాట్లాడుతూ, ప్రతి ధర్మం కూడా భగవంతుడు ప్రసాదించిన సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు సహాయం చేయడానికి వినియోగించాలని బోధిస్తుందని పేర్కొన్నారు. ఈ స్ఫూర్తితోనే తాను నిర్వహిస్తున్న 'చిల్డ్రన్స్ ఫ్యాన్సీ' దుకాణం ద్వారా వచ్చే ఆదాయంలో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు కేటాయిస్తూ, గత 178 నెలలుగా నిరంతరాయంగా పేదలకు సహాయ సహకారాలు అందిస్తున్నట్లు తెలిపారు.
సేవ చేయాలనే సంకల్పం ఉంటే తమకు ఉన్న కొద్దిపాటి సంపదతోనైనా ఇతరులకు అండగా నిలవవచ్చని ఆయన పేర్కొన్నారు. సమాజంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు చేతనైనంత సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు వివరించారు.

**దివ్యాంగులకు ఉపాధి కల్పించడమే తదుపరి లక్ష్యం**
రానున్న రోజుల్లో హెల్పింగ్ సంస్థ సేవలను మరింత విస్తరించి, ఎక్కువ మంది పేదలకు సహాయం అందించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు మునీర్ బాషా వెల్లడించారు. ముఖ్యంగా దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా, సొంత కాళ్లపై నిలబడి గౌరవప్రదమైన జీవితాన్ని గడిపేలా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు త్వరలోనే నూతన కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నట్లు తెలిపారు.
కేవలం నిత్యావసర సరుకుల పంపిణీకే పరిమితం కాకుండా, దివ్యాంగులకు జీవనోపాధి కల్పించడం ద్వారా వారి ఆర్థిక స్వావలంబనకు తోడ్పడటమే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు.

**సేవా కార్యక్రమంలో పలువురి భాగస్వామ్యం**
ఈ కార్యక్రమంలో న్యాయవాది రాజేశ్వరరావు, గరికపాటి రమేష్, కొల్లూరు హరినాథ్, బాబా ఫరీద్, సుధా ల్యాబ్ హబీబ్‌తో పాటు హెల్పింగ్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ లైన్ల పేరుతో వందేళ్ల నాటి రావిచెట్టుకు గొడ్డలి!

**మస్తానయ్య జెండా మాను చెట్టును నరికివేతపై గ్రామస్తుల ఆవేదన**

**ప్రత్యామ్నాయ మార్గాలున్నా పట్టించుకోలేదా? ఇదేనా అభివృద్ధి అంటూ విమర్శలు!**

**శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 18:**
విద్యుత్ లైన్ల ఏర్పాటు పేరుతో వందేళ్ల చరిత్ర కలిగిన రావిచెట్టును దెబ్బతీయడంపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అభివృద్ధి పేరుతో పర్యావరణానికి, గ్రామ సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచిన వృక్షాలను ధ్వంసం చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నిస్తున్నారు.
తొట్టంబేడు మండలం పెద్దకన్నలి పంచాయతీ పరిధిలోని కొత్తకన్నలి గ్రామంలో ఇటీవల నూతన విద్యుత్ లైన్లను ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో గ్రామంలో సుమారు వందేళ్ల చరిత్ర కలిగిన మస్తానయ్య రావిచెట్టుకు చెందిన బలమైన కొమ్మలను తొలగించి, చెట్టు మధ్య నుంచి విద్యుత్ లైన్లు ఏర్పాటు చేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. ఎంతో అపురూపంగా భావించే ఈ వృక్షాన్ని దెబ్బతీయడంపై స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ, సంబంధిత కాంట్రాక్టర్ పట్టించుకోలేదని ఆరోపిస్తున్నారు.

**గ్రామ సంప్రదాయాలకు ప్రతీకగా రావిచెట్టు**





ఈ రావిచెట్టు వద్ద మస్తానయ్య దర్గాను ఏర్పాటు చేసుకుని, గ్రామస్తులు ప్రతి సంవత్సరం గంధపోత్సవం (జెండా ఉత్సవం) నిర్వహించేవారు. దశాబ్దాలుగా గ్రామ ప్రజల ఆధ్యాత్మిక, సాంస్కృతిక అనుబంధానికి ప్రతీకగా నిలిచిన ఈ వృక్షాన్ని ఎంతో జాగ్రత్తగా కాపాడుకుంటూ వస్తున్నామని స్థానికులు పేర్కొంటున్నారు. అలాంటి చెట్టును విద్యుత్ లైన్ల ఏర్పాటు పేరుతో అడ్డగోలుగా దెబ్బతీయడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**అధికారుల తీరుపై అసంతృప్తి**
చెట్టుకు నష్టం కలిగించడంపై గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేయగా, విద్యుత్ నిర్వహణ అధికారులు సూచించిన మేరకే పనులు చేస్తున్నామని కాంట్రాక్టర్ సమాధానం ఇచ్చినట్లు సమాచారం. ఈ విషయంపై తొట్టంబేడు విద్యుత్ శాఖ ఏఈని వివరణ కోరగా, తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్లు సమాధానం ఇచ్చారని గ్రామస్తులు పేర్కొంటున్నారు. దీంతో బాధ్యత ఎవరిదన్న ప్రశ్న స్థానికుల్లో వ్యక్తమవుతోంది.

**ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నా ఇదేనా అభివృద్ధి?**
విద్యుత్ లైన్ల ఏర్పాటుకు ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలించే అవకాశం ఉన్నప్పటికీ, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా పురాతన వృక్షానికి నష్టం కలిగించడంపై గ్రామస్తులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాల నేపథ్యంలో చెట్ల కొమ్మలు విద్యుత్ తీగలకు తగిలి లైన్లు దెబ్బతినే ప్రమాదం కూడా ఉందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
విద్యుత్ సదుపాయాల కల్పన అవసరమే అయినప్పటికీ, పర్యావరణ పరిరక్షణతోపాటు గ్రామాల చారిత్రక, ఆధ్యాత్మిక వారసత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.
ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి, ఈ ఘటనపై విచారణ జరిపి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కొత్తకన్నలి గ్రామస్తులు కోరుతున్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

క్రికెట్ లో విన్నర్, రన్నర్ లకు ట్రోఫీలు అందజేసిన గడికోట చెన్నారెడ్డి

**శ్రీకాళహస్తి రూరల్, పెన్ పవర్, అక్టోబర్ 18:**
క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో దోహదపడతాయని ప్రజా చైతన్య సేవా సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు గడికోట చెన్నారెడ్డి పేర్కొన్నారు. అన్నమయ్య జిల్లా రాయచోటి రూరల్ పరిధిలోని దిగువ అబ్బవరం గ్రామం నక్కావాండ్లపల్లి సమీపంలోని క్రీడా మైదానంలో నిర్వహించిన వన్డే ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ టోర్నమెంట్‌కు ట్రోఫీలను స్పాన్సర్ చేసిన చెన్నారెడ్డి.. విజేత శ్రీరాములు జట్టుకు, రన్నరప్ రమేష్ నాయక్ జట్టుకు ట్రోఫీలను అందజేశారు. రెండు మ్యాచ్‌ల్లోనూ అద్భుతమైన ప్రతిభ కనబరిచిన బాలాజీకి మ్యాన్ ఆఫ్ ది సిరీస్ ట్రోఫీని అందజేశారు. ఈ సందర్భంగా చెన్నారెడ్డి మాట్లాడుతూ ప్రశాంతమైన వాతావరణంలో క్రీడా పోటీలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు.



స్నేహపూర్వక వాతావరణంలో నిర్వహించిన ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్‌లో తనను కూడా భాగస్వామిని చేయడం ఆనందంగా ఉందని తెలిపారు. భవిష్యత్తులోనూ క్రీడాకారులకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం విజేత, రన్నరప్ జట్ల కెప్టెన్లు శ్రీరాములు, రమేష్ నాయక్‌లు గడికోట చెన్నారెడ్డిని శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. ఫ్రెండ్లీ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు సహకరించి విజయవంతం చేసిన క్రీడాకారులకు, అలాగే మ్యాచ్‌లు నిర్వహించుకునేందుకు అనుమతి ఇచ్చిన అన్నమయ్య జిల్లా క్రీడల అధికారి చంద్రశేఖర్‌తో పాటు ఆయన సిబ్బందికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.....

## బీర్పూర్ మండలంలో ఎంపీ నిధులతో మంజూరైన హైమాస్ లైట్ ప్రారంభోత్సవం

### -గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా ఎంపీ అరవింద్ ధర్మపురి కృషి డాక్టర్ . బోగ శ్రావణి

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు అరవింద్ ధర్మపురి నిధుల ద్వారా మంజూరైన హైమాస్ లైట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో బీజేపీ జగిత్యాల నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్,బోగ శ్రావణి పాల్గొన్నారు.

ఈ హైమాస్ట్ లైట్‌ను గ్రామ ఉపసర్పంచ్ జక్కుల నాగరాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ బోగ శ్రావణి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ప్రజల అవసరాలను తీర్చడానికి ఎంపీ అరవింద్ ధర్మపురి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. హైమాస్ లైట్ల ఏర్పాటు వల్ల గ్రామంలోని ప్రధాన కూడళ్లు, రహదారుల వద్ద రాత్రివేళ వెలుతురు అందడంతో ప్రజలకు సౌకర్యం కలగడమే కాకుండా, రాకపోకలకుమరియుప్రజలభద్రతకుఉపయోగకరం





గా ఉంటుందని పేర్కొన్నారు.

కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి నిధులను ప్రజాఅవసరాలకువినియోగిస్తూగ్రామాల అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో బీజేపీ ఎల్లప్పుడూ ముందుంటుందని, గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో బీర్పూర్ మండల అధ్యక్షులు అడెపు నర్సయ్య, జిల్లా కార్యదర్శి పాత రమేష్,ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు నారపాక అశోక్,శ్రీపతి రమేష్,స్థానిక ప్రజాప్రతినిధులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## “బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక“

### అని,రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

బతుకమ్మపండుగతెలంగాణసంస్కృతి,సంప్రదాయాలకుపతీక అని,ప్రకృతినిపూలరూపంలఆరాధించేఈపండుగమహిళల ఐక్యతకు, ఆత్మీయతకు నిదర్శనమనిరాయికల్ మున్సిపల్‌చైర్మన్‌కట్కామ్‌రవీందర్‌అన్నారు.

జగిత్యాలజిల్లారాయికల్‌మునిపల్‌కార్యాలయంలోతెలంగాణరాష్ట్రపండుగబతుకమ్మవేడుకలనుఘనంగానిర్వహిచారు. ఈసందర్భంగారంగురంగులపూలతోబతుకమ్మను పేర్చిసంప్రదాయబతుకమ్మపాటలుపాడుతూమహిళలుఆటపాటలతోసందడిచేశారు. పూలబతుకమ్మలతోమునిపల్‌కార్యాలయప్రాంగణంపండగశోభనుసంతరించుకుంది

ఈసందర్భంగాకమిషనర్‌మనోహర్‌గౌడ్‌మాట్లాడుతూతరతరాలుగావస్తున్నబతుకమ్మసాంప్రదాయాలనుకాపాడుకుంటూ,భావితరాలకుఅందించాలనిఆకాంక్షించారు. మహిళలు ఉత్సాహంగా పాల్గొని పండుగను ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని సంతోషంగా ఉందన్నారు



ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మనోహర్ గౌడ్, మేనేజర్ వెంకటి, కౌన్సిలర్లు రాకేష్ నాయక్, కల్లెడ చిన్న ధర్మాపురి, ఎలిగేటి లతిక అనిల్, తోపారపు ప్రశాంతి సురేష్, కునారపు మానస భూమేష్, బత్తిని మహేశ్వరి నాగరాజ్, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది, మెప్మా టిఎంసి రాధా, మెప్మా ఆర్ పి లు, మహిళ సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## బ్రహ్మాండాన్ని నడిపించే గురుత్వాకర్షణ శక్తి -

### అమ్మవారి “పాశ హస్తం“ మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రం



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

బ్రహ్మాండాన్ని నడిపించే గురుత్వాకర్షణ శక్తి – అమ్మవారి “పాశ హస్తం“ మరియు ఆధునిక విజ్ఞాన శాస్త్రం..........!!

శ్రీ లలితా త్రిపురసుందరి దేవి చేతుల్లో ఉండే ఆయుధాలలో, ఆమె ఎడమ వైపు పైచేతిలో ఉండే “పాశం“ (తాడు) అనే ఆయుధం.. చాలా మందికి తెలియని ఒక అద్భుతమైన బ్రహ్మాండ రహస్యాన్ని తనలో దాచుకుంది! అని సామాజికవేత్త ఆధ్యాత్మిక వ్యక్తిగా దైవచింతన గల వ్యక్తిగా సనాతన ధర్మ పరిరక్షకురాలు ఆదేపు సంగీత రాజమౌళి ఒక ప్రకటనలోతెలిపారుఆధ్యాత్మికగ్రంథాలలో,ఈపాశాని న్నఅమ్మవారుఅసురులను(రాక్షసులను)బంధించడానికి ఉపయోగించే ఒక ఆయుధంగా వర్ణించినప్పటికీ, దీని వెనుక ఉన్న అసలైన తత్త్వం ఆధునిక విజ్ఞాన శాస్త్రంతో(మోడరన్‌సైన్స్)అచ్చుగుద్దినట్లుసరిపోలుతు



ంది.దాని వెనుక ఉన్న ఆసక్తికరమైన నేపథ్యం ఇదిగో:గురుత్వాకర్షణ శక్తి – జగన్మాత పాశం:

ఆధునిక విజ్ఞాన శాస్త్రం ప్రకారం, ఈ విశ్వంలో ఉన్న కోట్లాది సూర్యుళ్లు, గ్రహాలు, నక్షత్రాలు తమ కక్ష్యలను (ఒరేబిట్స్ ) దాటిపోకుండా ఒకదానితో ఒకటి బంధించబడి ఉండటానికి కారణం గురుత్వాకర్షణ శక్తి (గ్రావిటీ ). ఈ శక్తి గనుక లేకపోతే, విశ్వం ముక్కలై నశించిపోతుంది.

ఈ అండసరాచరాలన్నీ చెల్లాచెదురు కాకుండా, ప్రేమానురాగాలనే తాడుతో ఒకదానితో ఒకటి కట్టి, తనలోనే ఉంచుకున్న మహాశక్తి యొక్క పరాక్రమమే అమ్మవారి చేతిలో ఉన్న ‘పాశం‘. ఆమె సృష్టించిన ఆకర్షణ శక్తి వల్లే ఈ జగత్తంతా నడుస్తోంది!

మానవ శరీరంలో పాశం యొక్క ప్రాముఖ్యత తమిళంలో“పాశం“అనేపదానికి‘(ప్రేమ),(ఆశ/కోరిక), (బంధం) అని అనేక అర్థాలు ఉన్నాయి.

ఈ ఆయుధం మానవ శరీరంలో మన “కోరికలను“ సూచిస్తుంది.

మనం దేనినైతే తీవ్రంగా కోరుకుంటామో, దేనిపై ఎక్కువ ప్రేమను పెంచుకుంటామో... దానిని మనవైపు లాక్కునే ఒక అయస్కాంత శక్తి (మాగ్నేటిక్ ఎనర్జీ ) మన మనస్సుకు ఉంది. మనం ప్రాపంచిక వస్తువులపై పాశాన్ని (మోహాన్ని) పెంచుకుంటే అది మనల్ని సంసార బంధాలలో నెట్టేస్తుంది; అదే పాశాన్ని (భక్తిని) అమ్మవారిపై ఉంచితే, అది మనల్ని పరమానంద స్థితికి తీసుకెళ్తుందని సిద్ధుల వాక్కు.

ఇచ్ఛాశక్తి మహాపాశం:

శ్రీ లలితా సహస్రనామ స్తోత్రం అమ్మవారి పాశాన్ని “ఇచ్ఛాశక్తి మహాపాశాయై నమః“ అని కీర్తిస్తుంది. అంటే, మనుషులలో ఉండే ‘అనుకున్నది సాధించే మహా శక్తి‘ ఆమె స్వరూపమే. మనకు కావలసిన వాటినిఆకర్షించుకునేశక్తినిఅమ్మవారు ఈఆయుధంద్వారామనకుప్రసాదిస్తుంది. అమ్మవారిచేతిలోఉన్నపాశంమనల్నిశిక్షించడానికికాదు;విశ్వంలోనిప్రతిఅణువునూప్రేమతోముడిపెట్టిఉంచడానికి!మనలోఉన్నపవిత్రమైనప్రేమానురాగాలు, లోతైన ఆకర్షణ శక్తి.. అమ్మవారి అనుగ్రహం వల్ల కలిగినవే అని గ్రహించడమే నిజమైన “శాక్త జ్ఞానం“!అని ఆ ప్రకటనలో సంగీత రాజమౌళి తెలిపారు

## మహిషా పట్టణ అభివృద్ధికి కేంద్ర నిధుల సాధనే లక్ష్యం!

### కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తో మర్యాదపూర్వక భేటీ

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

కరీంనగర్ లోని శ్రీ మహాశక్తి ఆలయంలో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి, బీజేపీ సీనియర్ నాయకులు బండి సంజయ్ ను మహిషా బీజేపీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పలు ముఖ్యమైన అంశాలపై విస్తృతంగా చర్చించారు.

ఈ భేటీలో ముధోల్ నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ స్థితిగతులను వివరించడంతో పాటు, పార్టీని మరింత బలోపేతం చేసే అంశాలపై చర్చ జరిగింది. అదేవిధంగా మహిషా పట్టణ అభివృద్ధిపై ప్రత్యేకంగా దృష్టి సారించారు.

మహిషా పట్టణంలో మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం నుంచి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా నిధులు మంజూరు చేసి, మహిషా నగరాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని బండి సంజయ్ ను కోరడం జరిగింది. ముఖ్యంగా రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సౌకర్యం, వీధి దీపాలు, పార్కులు, పారిశుద్ధ్యం వంటి అంశాలపై నిధులు అవసరమని వివరించారు.

మహిషా పట్టణం వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని నాయకులు తెలిపారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా నిధులు సాధించి మహిషాను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

వారి విజ్ఞప్తిపై సానుకూలంగా స్పందించిన బండి సంజయ్, త్వరలో మహిషా పట్టణానికి వచ్చి పార్టీ కార్యకర్తలతో కలిసి



ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం సంతోషకరం. ఈ భేటీ మహిషా పట్టణ అభివృద్ధికి మరింత ఆశలు కల్పించింది.

ఈ కార్యక్రమంలో మేయర్ కొలగాని శ్రీనివాస్, మహిషా పట్టణ భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు గాలి రాజన్న, బీజేపీ మహిషా నగర యువ నాయకుడు కాసరోల్ల ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు.

మహిషా అభివృద్ధే మా లక్ష్యంఢ ప్రజలకు మెరుగైన సౌకర్యాల కల్పనే మా సంకల్పం!

కాసరోల్ల ప్రవీణ్ కుమార్

భారతీయ జనతా పార్టీ మహిషా నగర యువ నాయకుడు

## చెక్ పవర్ రద్దుపై సర్పంచ్ దశరథ్ నిరసన దీక్ష

### సర్పంచ్ కు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుంది: డా. పడకంటి రమాదేవి





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

కుంటాల మండలం కల్లూరు గ్రామ సర్పంచ్ దశరథ్ కు చెక్ పవర్ రద్దు చేయడాన్ని నిరసిస్తూ ఆయన చేపట్టిన 48 గంటల నిరసన దీక్షకు బీఆర్ఎస్ నాయకురాలు డా. పడకంటి రమాదేవి మద్దతు తెలిపారు.

ఎమ్మెల్యే ఒత్తిడితోనే సర్పంచ్ దశరథ్ చెక్ పవర్ ను రద్దు చేశారని ఆరోపిస్తూ, తనకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన నిరసన దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా దీక్షా శిబిరాన్ని సందర్శించిన డా. పడకంటి రమాదేవి సర్పంచ్ కు సంఘీభావం ప్రకటించారు.

సర్పంచ్ దశరథ్ కు న్యాయం జరిగే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆయనకు అండగా ఉంటుందని డా. పడకంటి రమాదేవితెలిపారు.

ప్రజలచే ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధికి న్యాయం జరగాలని, ఈ విషయంలో తగిన న్యాయం జరిగే వరకు పోరాటానికి మద్దతు కొనసాగిస్తామని పేర్కొన్నారు.

**నిరసన దీక్షకు పలువురు నాయకుల సంఘీభావం**

ఈ నిరసన కార్యక్రమంలో భైంసా మాజీ ఎంపీపీ రాజేశ్వర్, సిరిపెల్లి సర్పంచ్ సతీష్, ఆరెపల్లి, లోకేశ్వరం బీఆర్ఎస్ నాయకులు గంగాధర్, భైంసాకు చెందిన అక్షయ్, సంపత్ పటేల్, రాయపూర్ కండ్లి సర్పంచ్ తో పాటు కుంటాల, నర్సాపూర్, కుబీర్, భైంసా మండలాలకు చెందిన పలువురు సర్పంచ్ లు పాల్గొని దశరథ్ కు మద్దతు తెలిపారు.

## రాఘవపేటలో శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ జన్మదిన వేడుకలు..

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

జగిత్యాల జిల్లా మల్లాపూర్ మండలం రాఘవపేటలో కోరుట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే డా. కల్వకుంట్లసంజయ్‌జన్మదినోత్సవాన్నిపురస్కరించుకుని బీఆర్ఎస్‌పార్టీరాఘవపేటగ్రామశాఖఆధ్వర్యంలోఎమ్మెల్యేస్వగ్రామమైన రాఘవపేటలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సంతోషాచారి వేదమంత్రోచ్చరణలనడుమప్రత్యేకపూజలునిర్వహించి,ఎమ్మెల్యేడా. సంజయ్‌ఆయురారోగ్యాలతో,సుఖసంతోషాలతోవర్ధిల్లాలని,ప్రజాసేవలోమరింతముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఎమ్మెల్యే జన్మదినాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. సంజయ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలోగ్రామ సర్పంచ్, బీఆర్ఎస్ పార్టీ మల్లాపూర్ మండల అధ్యక్షులు తోట శ్రీనివాస్, గ్రామ శాఖ అధ్యక్షులు సుద్దు రాజుకుమార్, ఉప సర్పంచ్ మద్దెల నర్సయ్య, వార్డు సభ్యులు అడపా హారిక, గురిజెల మాధురి, వీవీడీసీ చైర్మన్ అద్వాలా మల్లేశ్,బీఆర్ఎస్‌వీకోరుట్ల నియోజకవర్గ నాయకులు బైరి రవికుమార్ యాదవ్, మాజీ మార్కెట్ డైరెక్టర్ బైరి రాకేష్ యాదవ్, నాయకులు బండి రాజు, లోక రవి, గురిజెల రమేష్, తోట సంతోష్, బైరి రాజు కుమార్, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు ఒడ్డం రవి, మాధం రమేష్, బైరి బక్కన్న, కాశేశ్వరపు సాయి, ఆకుల గంగారెడ్డి, మేకర్తి శంకర్, దండ్ల పోచయ్య తదితర బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సంజయన్న అభిమానులు పాల్గొన్నారు.

అలాగే రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కామ్




రవీందర్ వైస్ చైర్మన్ తురగా సౌజన్య శ్రీధర్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎలిగేటి అనిల్ కుమార్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బర్కశీ మల్లేష్, కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

## కీసర ప్రధాన రోడ్డు పక్కన హోటల్ నిర్మాణం..

### స్థానికులు కంప్లైంట్ ఇచ్చినా అధికారులు పట్టించుకోవడం లేదా?ఇందులోని ఆంతర్యం ఏమిటి?

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**



కీసర ప్రధాన రహదారి పక్కన సర్వే నంబర్లు 202,208లో భారీ హోటల్ నిర్మాణం జరుగుతుంది. స్థానికులు కంప్లైంట్ ఇచ్చిన పట్టించుకోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నిర్మాణ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారి మరియు కీసర డివిజన్ డిప్యూటీ కమిషనర్ రామలింగం పాత్రపై స్థానికులు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. భారీ స్థాయిలో నిర్మాణం కొనసాగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు తనిఖీలు నిర్వహించారా? నిర్మాణ అనుమతులను పరిశీలించారా? కీసర డివిజన్ డిప్యూటీ కమిషనర్ రామలింగం పై వస్తున్న ఆరోపణలకు సమాధానం ఏమిటి? ఈ ప్రశ్నలకు సంబంధిత అధికారులు స్పష్టమైన సమాదానాలు ఇవ్వాల్సిన అవసరం ఉంది. అధికారిక రికార్డుల ఆదారంగా వాస్తవాలను వెల్లడించి ప్రజల్లో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాలి. ఈ నిర్మాణం పై తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో వాసవి మాత

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

ఒంటిమిట్ట శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి నవరాత్రులలో ఎనిమిదవ రోజు ఆదివారం “ దుర్గాష్టమి “సందర్భంగావాసవి మాత శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో దర్శనం ఇస్తుంది. వాసవి మాత లో పట్టుచీర పూలు తో శోభాయ మణంగా అలంకరించారు. భక్తులు భక్తిశ్రద్ధలతో కాయ కర్పూరం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు

## జగిత్యాల జిల్లా ప్రజలకు, పోలీస్ కుటుంబ సభ్యులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు - జగిత్యాల జిల్లా ఎస్పీఅశోక్ కుమార్

### -జిల్లా పోలీసు కార్యాలయ ఆవరణలో అంగరంగ వైభవంగా బతుకమ్మ సంబరాలు.



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

సెలవు లేని పోలీసులకు బతుకమ్మ ఆడటం ఎంతో ఉల్లాసంగా ఆడడంతోవారికివిరామం దొరికినట్టుందిఅని మహిళాపోలీసులుఅన్నారుతెలంగాణసంస్కృతి,సాంప్రదాయాలకుఅద్దంపట్టేబతుకమ్మ వేడుకలు జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆట పాటలు, కోలాటాలతో



బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి ఈ యొక్క కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ హాజరై వేడుకలను ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎస్పీఅశోక్ కుమార్ మాట్లాడుతూ... బతుకమ్మ పండుగ తెలంగాణ ఆత్మను ప్రతిబింబించే పండుగఅనిఇలాంటివేడుకలు సాంప్రదాయ విలువలను కాపాడటమే కాకుండా, కుటుంబ బంధాలను మరింత బలపరుస్తాయి అని అన్నారు ఎక్కడైనా దేవుళ్లకు పూలు పెట్టి కొలుస్తాము, కానీ పువ్వులనే దేవతగా కొలిచే సాంప్రదాయంఒక తెలంగాణ లో మాత్రమే ఉందన్నారు తెలంగాణసంస్కృతికిచారిత్రకచిహ్నంబతకమ్మనిమరియు తెలంగాణ సంస్కృతికి అద్దం పట్టే బతుకమ్మ వేడుకలు ప్రపంచవ్యాప్తంగాప్రాచుర్యం పొందుతున్నాయి తెలిపారు పోలీసు వారి కుటుంబ సభ్యులతో బతుకమ్మ ఆడటం ఇంత మంది కుటుంబ సభ్యులను కలిసినందుకు వారితోబతుకమ్మసంబరాల్లోపాల్గొన్నందుకు ఆనందంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ,పోలీసు సిబ్బంది,వారి కుటుంబ సభ్యులతో కలిసి బతుకమ్మ ఆడుతూ సాంప్రదాయ ఉత్సాహాన్ని పంచుకున్నారు. మహిళా పోలీస్ సిబ్బంది అందరూ రంగురంగుల చీరలతో బతుకమ్మలను అలంకరించి పాటలు పాడుతూ ఆనందోత్సాహాలతో వేడుకను జరిపారు. అలాగే అందంగా, సాంప్రదాయ శైలిలో బతుకమ్మలను రూపొందించినవారికి ప్రత్యేక బహుమతులను ప్రదానం చేసి సత్కరించారు.

ఈ కార్యక్రమంలో డీఎస్పీ పురుషోత్తం రెడ్డి,ఇన్స్పెక్టర్లు మరియు ఎస్.ఐ లు మహిళా సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థుల చిరునవ్వులోనే నిజమైన సంతృప్తి

**చిన్న సేవతో విద్యార్థుల మనసుల్లో చెరగని స్థానం**
**సార్.. బాగున్నారా అంటూ మోహన్ రావు పటేల్ ను పలకరించిన విద్యార్థులు**



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయానికి వచ్చిన ప్రజా ట్రస్ట్ చైర్మన్, బీజేపీ సీనియర్ నాయకులు బోస్లే మోహన్ రావు పటేల్ ను విద్యార్థులు ఆప్యాయంగా పలకరించారు.
విద్యార్థులు "సార్.. బాగున్నారా" అంటూ పలకరించడంతో పటేల్ వారితో ఆప్యాయంగా ముచ్చటించారు. అమ్మవారి ఆశీస్సులతో విద్యార్థులు విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు ఎదగాలని, భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకుని తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు ప్రతిష్ఠలు తీసుకురావాలని కోరారు.
విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించిన బోస్లే మోహన్ రావు పటేల్ వారికి చదువుపై శ్రద్ధ పెట్టాలని, క్రమశిక్షణతో ముందుకు సాగాలని సూచించారు.

### బాసర.శ్రీ సరస్వతి అమ్మవారి సన్నిధిలో ప్రజా ట్రస్ట్ చైర్మన్ బోస్లే మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు

# రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని అమ్మవారికి పూజలు





**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయంలో ప్రజా ట్రస్ట్ చైర్మన్, సీనియర్ బీజేపీ నాయకులు బోస్లే మోహన్ రావు పటేల్ ప్రత్యేక పూజలు నిర్వహించారు.
ఆలయానికి చేరుకున్న మోహన్ రావు పటేల్ కు ఆలయ అర్చకులు సంప్రదాయ పద్ధతిలో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి అభిషేకం, అర్చన, కుంకుమ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని, రాష్ట్రంలో సకాలంలో వర్షాలు కురిసి పంటలు సమృద్ధిగా పండాలని అమ్మవారిని ప్రార్థించారు.
అనంతరం మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ.. ఎల్ నినో ప్రభావంతో రానున్న వేసవిలో కరువు పరిస్థితులు తలెత్తకుండా, ప్రజలందరికీ మంచి జరగాలని అమ్మవారిని వేడుకున్నట్లు తెలిపారు. రైతులు పండించిన పంటలకు అనుకూల పరిస్థితులు ఉండాలని, గిట్టుబాటు ధరలు లభించాలని, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నట్లు పేర్కొన్నారు.
విద్యార్థులు విద్యలో రాణించాలని, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవ్వాలని, సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొనాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.
అమ్మవారి ఆశీస్సులతోనే ప్రజలందరికీ మేలు జరుగుతుందని, ప్రతి ఒక్కరూ భక్తి శ్రద్ధలతో ముందుకు సాగాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు, ప్రజా ట్రస్ట్ సభ్యులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు పాల్గొన్నారు.
చైర్మన్, మోహన్ రావు ప్రజా ట్రస్ట్
బీజేపీ సీనియర్ నాయకులు

# కనకదుర్గాదేవిగా దర్శనమిస్తున్న అమ్మవారు

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

తుళ్లూరులో దుర్గాష్టమి సందర్భంగా ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు.
గీత మందిరం సెంటర్ వద్ద అమ్మవారిని కనకదుర్గాదేవిగా సుందరంగా అలంకరించి ప్రత్యేకంగా కుంకుమార్చన చేపట్టారు.
అలాగే శ్రీ వేణుగోపాలస్వామి, భద్రకాళి సమేత వీరభద్ర స్వామి, మరియు శ్రీ మల్లికార్జున సమేత కనకదుర్గమ్మ ఆలయాల్లో సహస్ర నామార్చన, హోమ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో జరిగాయి.
అయ్యన్న చెరువు వద్ద శ్రీ పోలేరమ్మకు అభయదుర్గా అలంకరణ చేసి, భక్తుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు



# హైకోర్టులో ఎంపీ మిథున్ రెడ్డి హౌస్ మోషన్ పిటిషన్



**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

పుంగనూరు మున్సిపాలి చోటుచేసుకున్న పరిణామాలు మరియు ఘటనలపై ఎంపీ మిథున్ రెడ్డి హైకోర్టులో హౌస్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు.
నామినేషన్ప్రక్రియపైతామున్యాయపోరాటంకొనసాగిస్తామని ఆయన
ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
ఇప్పటికే ఎంపీ మిథున్ రెడ్డి అలాగే మాజీ మంత్రి పెద్దిరెడ్డి.రామచంద్రారెడ్డిలకుపుంగనూరులోకప్రవేశించవద్దని పోలీసులు నోటీసులు జారీ చేసిన నేపథ్యంలో ఈ పిటిషన్ రాజకీయ వర్గాల్లో అత్యంత చర్చనీయాంశమైంది.
ఈ వ్యవహారంపై తదుపరి విచారణ మరియు పరిణామాలు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారనున్నాయి.

# కైకలూరు నియోజకవర్గం సమస్యలు

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**



కైకలూరు నియోజకవర్గ పరిధిలోని తక్కెళ్లపాడు గ్రామం నుంచి కైకలూరు వెళ్లే ప్రధాన రహదారి అత్యంత దారుణంగా తయారైంది. రోడ్డంతా గుంతలమయంగా మారడంతో ఈ మార్గంలో ప్రయాణించే పౌరులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.
కనీసం వాహనం వెళ్లడానికి కూడా వీలులేని పరిస్థితి నెలకొనడంతో డ్రైవర్లు ఎటు వైపు నుంచి వెళ్లాలో తెలియక, వాహనాలను అదుపు చేయలేక తీవ్రంగా కంగారు పడుతున్నారు. ముఖ్యంగా పాఠశాల బస్సులు ఈ రోడ్డుపై వెళ్లాలంటే డ్రైవర్లు, తల్లిదండ్రులు భయంతో అల్లాడిపోతున్నారు.
రహదారి సరిగ్గా లేకపోవడం వల్ల విద్యార్థులు పాఠశాలలకు సమయానికి చేరుకోలేకపోతున్నారు. ఉదయం బడికి వెళ్లేటప్పుడు, సాయంత్రం తిరిగి ఇళ్లకు చేరుకునే సమయంలో గంటల కొద్దీ ఆలస్యమవుతోందని గ్రామీణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం రాకపోకలు సాగించే ఉద్యోగులు, వ్యాపారులు, అత్యవసర వైద్య సేవల కోసం వెళ్లే రోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.
ఈ తీవ్రమైన సమస్యపై సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి, ప్రమాదాలు జరగకముందే రహదారికి మరమ్మతులు చేపట్టి తమ రవాణా కష్టాలను తీర్చాలని తక్కెళ్లపాడు గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ప్రభుత్వ సాధరణ ఆసుపత్రిలో దుర్గా పూజలు, బతుకమ్మ ఆటలు,పూజలు...

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి ఆవరణలో మెటా ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో సెక్యూరిటీ, సానిటేషన్, పర్యవేక్షక సిబ్బందిచే ఆదివారం నాడు బతుకమ్మ పూజలు ఘనంగా నిర్వహించారు. సిబ్బందిని ఉత్సాహపరుస్తూ దుర్గ మాతను వేడుకుంటూ ఆటలు పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మెటా ఫోర్స్ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజర్ ఎం.కార్తీక్, సూపర్వైజర్లు చిన్న రాజు,బాబు,మహేష్, శేఖర్, సానిటరీ సిబ్బంది రాధా, కృష్ణమ్మ,రేణుక , బాలకిస్తమ్మ, సంతోషమ్మ ,రాణి, భారతమ్మ,లక్ష్మమ్మ, బలమణి ఇతర సానిటరీ సిబ్బంది సెక్యూరిటీ సిబ్బంది పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 20న సీఎం రేవంత్ రెడ్డి కొండారెడ్డిపల్లి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

నాగర్కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని వంగూరు మండలం, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వగ్రామమైన కొండారెడ్డిపల్లిలో ఈనెల 20న నిర్వహించనున్న దసరా ఉత్సవాల్లో పాల్గొననున్న నేపథ్యంలో పర్యటన ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఉన్నంత అధికారులు దగ్గరుండి పనులు పూర్తి చేయిస్తున్నారు. ఇప్పటికే వనపర్తి జిల్లా కలెక్టర్,నాగర్ కర్నూల్ జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి అధికారులను ఆదేశించారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా అన్ని జిల్లా శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు.
రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లపై కొండారెడ్డిపల్లి గ్రామాన్ని సందర్శించి ఏటీసీ కేంద్ర నిర్మాణ స్థలం, భూగర్భ మరుగునీటి శుద్ధి కేంద్రాన్ని నూతనంగా ప్రారంభించనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ సమావేశ మందిరంలో జిల్లా ఇన్చార్జి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అచ్చంపేట సబ్ కలెక్టర్ సలోని చాబ్రా, అదనపు కలెక్టర్లు బి. చెన్నయ్య,దేవసహాయంతో కలిసి వివిధ శాఖల జిల్లాఅధికారులతో ఏర్పాట్లపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనకుఅవసరమైన ఏర్పాట్లన్నింటినీ ముందస్తుప్రణాళికతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని సూచించారు. భద్రతా ఏర్పాట్లు, పర్యటన ప్రాంగణం సిద్ధం చేయడం, పారిశుద్ధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా, రవాణా సదుపాయాల కల్పనపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆదేశించారు.
గ్రామప్రజలకుఎలాంటిఇబ్బందులుకలగకుండావసరమైనసౌకర్యాలుకల్పించాలని సంబంధిత శాఖల అధికారులకు సూచించారు.
ప్రతి శాఖకు కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించాలని, పనుల్లో జాప్యం జరగకుండా నిర్దేశిత గడువులోగాఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. క్షేత్రస్థాయిలో పనుల పురోగతిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏర్పాట్లలో ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనేఉన్నతాధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించాలని సూచించారు. శాఖలమధ్యసమన్వయంతోపనిచేస్తూపర్యటననుసజావుగానిర్వహించేందుకుఅధికారులుఅప్రమత్తంగాఉండాలని ఆదేశించారు.ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా పోలీసు అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని డిఎస్పిని కలెక్టర్ ఆదేశించారు.
పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొండారెడ్డిపల్లిలో నూతనంగానిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ),అండర్గ్రౌండ్డ్రైనేజీ వ్యవస్థను ప్రారంభించనున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు.అదేవిధంగా నూతనంగా మంజూరైన మూడు ఏటీసీ కేంద్రాల నిర్మాణ పనులకు రాష్ట్ర ముఖ్యమంత్రి శంకుస్థాపనచేయనున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు.








ముఖ్యమంత్రి పర్యటనను దృష్టిలో ఉంచుకుని భద్రత, మౌలికసదుపాయాలు, ఇతర ఏర్పాట్ల విషయంలో ప్రత్యేక అప్రమత్తతపాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈసమావేశంలో కొండారెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ వేంకటయ్య, ఉపసర్పంచ్వేమారెడ్డి, గ్రామ నాయకులు, మండల,నియోజకవర్గం,
జిల్లా స్థాయి అన్నిశాఖలఅధికారులు తదితరులు పాల్గొన్నారు.

### దర్శి మున్సిపాలిటీలో ఉద్రిక్తత.. చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ వేయకుండా అడ్డుకుంటున్నారని వైసీపీ అభ్యర్థి వెన్నపూస వెంకటరెడ్డి తీవ్ర ఆవేదన

### వార్తా లోకం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జ్ గుంజి అంకమ్మరావు

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

దర్శి మున్సిపాలిటీలో చైర్మన్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేయకుండా టీడీపీ నేతలు ఉద్దేశపూర్వకంగా అడ్డుకుంటున్నారని వైయస్సార్సీపీ అభ్యర్థి వెన్నపూస వెంకటరెడ్డి తీవ్రంగా ఆరోపించారు.
నామినేషన్ వేసేందుకు మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన తనపై ప్రత్యర్థి పార్టీ రౌడీలు, టీడీపీ శ్రేణులు విచక్షణారహితంగా దాడి చేసి తీవ్రంగా అవమానపరిచారని ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.
ఒక రాజకీయ పార్టీ తరపున చైర్మన్ అభ్యర్థిగా ప్రజాస్వామ్యబద్ధంగా పోటీ చేసే పూర్తి హక్కు రాజ్యాంగం ద్వారా తనకు ఉందని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు.
ఈ అరాచక పరిస్థితులపై రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా కలెక్టర్ మరియు పోలీసులు తక్షణమే స్పందించి, ఎలాంటి భయాలు లేకుండా తన నామినేషన్ సులభంగా దాఖలు చేసేలా తగిన రక్షణ చర్యలు కల్పించాలని ఆయన గట్టిగా డిమాండ్ చేశారు.



# ఏపీలో పతాక స్థాయికి 'స్థానిక' ఎన్నికల సందడి.. నామినేషన్లకు గడువు ముగింపు




**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

ఆంధ్రప్రదేశ్లో స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ అత్యంత ఉత్కంఠభరితంగా చివరి దశకు చేరుకుంది.
ఆదివారం మధ్యాహ్నం సరిగ్గా 3 గంటలతో నామినేషన్ల గడువు ముగియనుండటంతో రాజకీయ వాతావరణం వేడెక్కింది.
గడువు సమీపిస్తుండటంతో ప్రధాన రాజకీయ పార్టీల అభ్యర్థులు తమ బలగాలతో భారీ ర్యాలీలు నిర్వహించి, ఉత్సాహంగా తరలివచ్చి నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.
ముఖ్యంగా విజయవాడలో జనసేన పార్టీ తరపున ప్రముఖ నాయకులు వంగవీటి రాధా నామినేషన్ వేయనుండగా, అప్పటికే వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున అభ్యర్థి భాగ్యలక్ష్మి తమ నామినేషన్ పత్రాలను అధికారికంగా దాఖలు చేశారు.
కేవలం విజయవాడలోనే కాకుండా విశాఖపట్నం, కడప, కర్నూలుతో పాటు రాష్ట్రంలోని పలు ప్రధాన ప్రాంతాలలో నామినేషన్ల సందడి పతాక స్థాయికి చేరింది.

# జిల్లా పోలీస్ సాయుధ దళ కార్యాలయంలో ఆయుధ పూజ చేసిన జిల్లా ఎస్పీ : డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

విజయదశమి దసరా పండుగను పురస్కరించుకొని ఆదివారం దుర్గాష్టమి రోజున జిల్లా సాయుధ దళం (ఏఆర్) కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక ఆయుధ పూజ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖకు చెందిన ఆయుధాలు వాహనాలకు జిల్లా ఎస్పీ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖలో ప్రతి సంవత్సరం దసరా పండుగను పురస్కరించుకొని ఆయుధ పూజ ఒక గొప్ప సాంప్రదాయమని తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతిక గా విజయదశమి జరుపుకుంటారని అన్నారు. సమాజంలో చెడును పారద్రోలి ప్రజలకు రక్షణ కల్పిస్తూ శాంతిభద్రతల కోసం పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. ప్రజల మధ్య లక్ష్యంగా పోలీసు అధికారులు సిబ్బంది అంకితభావంతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా సూచించారు. జిల్లా ప్రజలకు పోలీస్ అధికారులకు సిబ్బందికి విజయదశమి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు నాగర్ కర్నూల్ డిఎస్పి శ్రీనివాసులు సిఐ అశోక్ రెడ్డి రిజర్వు ఇన్స్పెక్టర్లు జగన్ రాఘవరావు సబ్ ఇన్ స్పెక్టరు ఆర్మీ రిజర్వే పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రోడ్డు ప్రమాదంలో గాయపడిన బండ పర్వతాలు కుమారుడికి ఎమ్మెల్యే పరామర్శ

**శ్రీకాళహస్తి, పెన్ పవర్, అక్టోబర్ 18:**

గాయత్రి ఆసుపత్రికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి
నాగర్కర్నూల్: తెల్కపల్లి మండల అధ్యక్షులు బండ పర్వతాలు గారి కుమారుడు ఈ రోజు రోడ్డు ప్రమాదానికి గురై గాయపడటంతో, గాయత్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డా. కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి గారు ఆసుపత్రికి వెళ్లి ఆయనను పరామర్శించారు.
ఈ సందర్భంగా గాయపడిన ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, అందుతున్న వైద్య చికిత్స వివరాలను తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

# పులివెందుల స్థానిక పోరు.. జగన్‌కు బిగ్ టెస్టే..!



వైసీపీ అధినేత జగన్ సొంత నియోజకవర్గం పులివెందుల మున్సిపాలిటీ ఎన్నికల ప్రక్రియ భారీ ట్విస్టులతో ముడిపడిందనే చెప్పాలి. వైసీపీ తరపున ఇప్పటికే మహిళ నాయకురాలు, జగన్ బంధువు టికెట్ సంపాదించుకున్నారు. నామినేషన్ ప్రక్రియ కూడా పూర్తయింది. ఇక, టీడీపీ కూడా ఈ సీటును మహిళకు ఎంపిక చేశారు. దీంతో వైసిపి- టిడిపి మహిళా నాయకురాళ్ల మధ్య తీవ్రస్థాయిలో పోటీ అయితే ఉండనంది. ఇందులో ప్రధానంగా గమనించాల్సింది పులివెందుల మున్సిపాలిటీని దక్కించుకోవడం జగన్ కి ఇప్పుడు అత్యంత కీలకం.రాష్ట్రవ్యాప్తంగా పార్టీ పరిస్థితి దారుణంగా ఉన్న నేపథ్యంలో తన సొంత నియోజకవర్గంలో మున్సిపాలిటీని తన ఖాతాలో వేసుకోకపోతే అది మరింత ఇబ్బందికర పరిణామాలు సృష్టించే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల పరిస్థితులను చూసుకుంటే ఇరుపక్షాల మధ్య కూడా దాడులు జరిగాయి. అలాగే మాటల తూటాలు.. వ్యూహ ప్రతివ్యూహాలు కూడా ఇరు పక్షాల మధ్య కామన్ గా మారిపోయింది. మహిళా నాయకులు పోటీలో ఉన్న నేపథ్యంలో ఈ ఉద్రిక్తతలు మరింత పెరిగే అవకాశం ఉందా.. లేకపోతే సర్దుబాటు అవుతాయా అనేది చూడాలి.

కానీ అటు వైసిపి ఈ ప్రాంతాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం, ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచి తీరాలన్న వ్యూహంతో ముందుకు సాగుతూ ఉండడం గమనార్హం. అలాగే టిడిపి కూడా జగన్ నియోజకవర్గంలో తాము పాగా వేయాలని నిర్ణయించుకున్న క్రమంలో ఏం జరుగుతుందన్నది ఆసక్తిగా మారింది. అయితే ఎట్టి పరిస్థితుల్లోనూ గెలిచి తీరాలన్న వ్యూహాన్ని టిడిపి వైసిపిలు అనుసరిస్తున్నాయి. వైసీపీ తరఫున బరిలోకి దిగిన జగన్ చిన్నమ్మ వైయస్ ప్రమీల టిడిపి అభ్యర్థిగా ప్రకటించిన తుగుట్ల గీతా కుమారి ఇద్దరు సీనియర్ నాయకులు కావడం గమనార్హం.

అంతేకాదు.. ఇరువురికి స్థానికంగా బలమైన ఫాలోయింగ్ ఉండడం వంటివి కీలకంగా ఉన్నాయి. ప్రస్తుతం ఉన్న అంచనాల ప్రకారం టిడిపికి స్థానికంగా మద్దతు ఎక్కువ కనిపిస్తోంది. బీటెక్ రవి వ్యూహాలు అదేవిధంగా టిడిపి అధిష్టానం అనుసరిస్తున్న పద్ధతులు వంటివి ఈ నియోజకవర్గంలో ప్రభావం చూపించే అవకాశం స్పష్టంగా కనిపిస్తుంది. ప్రమీలమ్మ రంగంలోకి దిగడంతో వైఎస్ ఫ్యామిలీ ప్రభావం కూడా ఉంటుందన్నది పరిశీలకులు అంటున్నారు. మరి ఏం జరుగుతుందని చూడాలి. ఏది ఏమైనా జగన్‌కు ఇది అత్యంత సవాలుగా మారనుందన్నది ఖాయం.

# ఏపీ లోకల్ వార్ ఇంకా ట్విస్టులు ఉన్నాయ్.. వీళ్లకు బిగ్ టెస్ట్... !



స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైన శుక్రవారం నాడు రాయలసీమ జిల్లాల్లోని రాజంపేట పార్లమెంటు పరిధిలో ఘర్షణలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా రాయచోటి, పుంగనూరు నియోజకవర్గాల్లో టిడిపి వైసిపి వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణలు తారా స్థాయికి చేరాయి. కనీసం నామినేషన్ వేసే పరిస్థితి కూడా లేదన్న వాదన బలంగా వినిపించేలా చేసింది. దీనిపై పోలీసులు సీరియస్ గా స్పందించారు. తాజాగా 70 మందిపై కేసులు పెట్టారు. ఇంకా వందల మంది ఈ దాడుల్లో పాల్గొన్నారని భావిస్తూ.. వారి వివరాలను సేకరిస్తున్నారు. అయితే ఈ ఘర్షణలు ఇక్కడితో ఆగిపోయినట్టేనా ఇక అంతా ప్రశాంతంగా జరుగుతుందా అంటే దీనికి సమాధానం లేదు. ఎందుకంటే ఇంకా బలమైన, వివాదాస్పదమైన నియోజకవర్గాలు చాలా ఉన్నాయి. వాటిలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలు అత్యంత ప్రతిష్టాత్మకంగా మారుతున్నాయి. నువ్వా నేనా అన్నట్టుగా ఉన్న ఆయా నియోజకవర్గాల్లో మరిన్ని ట్విస్టులు ఎదురయ్యే అవకాశం కనిపిస్తోంది. వీటిలో ప్రధానంగా తాడిపత్రి, ఆళ్లగడ్డ, కర్నూలు, ఒంగోలు, చీరాల, బాపట్ల ఇట్లా అనేకమైన సమస్యాత్మక ప్రాంతాలు కనిపిస్తున్నాయి.

వీటిలో కూడా టిడిపి- వైసిపిల మధ్య చిరకాల ఘర్షణలు చోటు చేసుకుంటాయన్న అంచనాలు ఉన్నాయి. అలాగే మాచర్ల, గురజాల వంటి పల్నాడు ప్రాంతాల్లో సీట్లు కూడా హాట్ హాట్ గా ఉన్నాయి. ఇప్పటికే ఆయా ప్రాంతాల్లోని వైసిపి నాయకులను పోలీసులు హౌస్ అరెస్టులు చేయటం ఆంక్షలు విధించడం వంటివి ఉన్నప్పటికీ.. ఏ క్షణంలో ఏం జరుగుతుందని చెప్పడం కష్టంగా మారుతోంది. మరోవైపు టిడిపి నాయకులు కూడా ఏం జరిగినా ఫర్వాలేదు.. అనే రీతిలో నామినేషన్ కేంద్రాలకు వెళ్లే పరిస్థితి నెలకొంది.

దీనికి ప్రధానంగా దీర్ఘకాలంగా ఉన్న విభేదాలు, రాజకీయంగా జరుగుతున్న పరిణామాలు వంటిపై కారణాలని పరిశీలకులు భావిస్తున్నారు. నిజానికి కొన్ని ప్రాంతాలకు మాత్రమే ఒకప్పుడు పరిమితమైన

సమస్యలు ఇప్పుడు దాదాపు సగానికి పైగా నియోజకవర్గాలకు పాకడం ఆయా ప్రాంతాల్లో తీవ్రస్థాయి ఘర్షణలు చోటు చేసుకోవడం వంటివి చర్చనీయాంశంగా ఉన్నాయి. ఇరుపక్షాల్లోనూ పట్టుదల, ఆగ్రహం, ఒకరిపై ఒకరు ఆధిపత్యం చలాయించాలన్న ధోరణే కనిపిస్తోంది తప్ప ఎన్నికలను ప్రశాంతంగా ముందుకు తీసుకు వెళ్లాలన్న ఆలోచన కొరవడింది అన్నది వాస్తవం.

దీనిని పరిష్కరించేందుకు ఇరుపక్షాలు సమన్వయం చేసుకొని సమస్యలను పరిష్కరించే దిశగా అడుగులు వేయాలి. ముఖ్యంగా పులివెందుల, కుప్పం వంటి నియోజకవర్గాల్లో పరిస్థితులు మరింత దారుణంగా ఉండే అవకాశం ఉందని పోలీసులు ముందుగానే భావిస్తున్నారు. దీంతో ఆయా నియోజకవర్గాల్లో ఎన్నికల ప్రక్రియను సవాల్‌గా తీసుకుంటున్నారు. మరి ఏం జరుగుతుందనేది చూడాలి. ప్రస్తుతం అయితే సమస్యాత్మక ప్రాంతాలు పెరుగుతున్నాయి. పోలీసులు ఎన్ని చర్యలు తీసుకుంటున్నప్పటికీ ఏ మేరకు ఫలిస్తాయి అన్నది ఆందోళన గానే ఉంది.

# నామినేషన్ల చివరి రోజు ట్విస్టు.. మూడు చోట్ల వైసీపీకి షాక్



మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల గడువు ముగిసింది. ఆదివారం మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరించారు. ఆ తర్వాత సమయం మించిపోయిందని పలుచోట్ల అభ్యర్థులను వెనక్కి పంపారు. రాష్ట్రంలో మొత్తం వంద పట్టణ సంస్థలకు నామినేషన్లు స్వీకరించారు. ఇందులో 13 కార్పొరేషన్లు, 77 మున్సిపాలిటీలు, 10 నగర పంచాయతీలు ఉన్నాయి. అయితే రాయలసీమతోపాటు ప్రకాశం, పల్నాడు జిల్లాల్లో ఉద్రిక్త పరిస్థితులతో నామినేషన్ల ప్రక్రియకు ఆటంకం కలిగింది. మిగిలిన ప్రాంతంలో సజావుగా ముగిసింది. అధికార, విపక్షాల మధ్య ఘర్షణలతో రాయచోటి, దర్శి, పిడుగురాళ్లలో వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయలేకపోయారని చెబుతున్నారు.

మున్సిపల్ ఎన్నికల్లో తొలి ఘట్టం ముగిసింది. ఈ నెల 14న షెడ్యూల్ విడుదల కాగా, 16వ తేదీ నుంచి నామినేషన్లు స్వీకరించారు. సోమవారం నామినేషన్లను పరిశీలిస్తారు. 21వ తేదీ వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉంది. ఆ తర్వాత అభ్యర్థుల తుది జాబితా విడుదల చేస్తారు. 26వ తేదీవరకు అభ్యర్థులు ప్రచారం చేసుకునేందుకు గడువు ఉంది. 28న పోలింగ్, 30న ఫలితాలు విడుదల అవుతాయి. మూడు రోజులుగా వంద పట్టణ సంస్థల్లో నామినేషన్లు స్వీకరించగా, రాయలసీమలోని ఉమ్మడి కడప, చిత్తూరు జిల్లాల్లో పలుచోట్ల ఘర్షణలు చోటుచేసుకున్నాయి.తొలిరోజు పుంగనూరులో మొదలైన గొడవ పులివెందులలో పతాకస్థాయికి చేరింది. చివరికి మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి సైతం జోక్యం చేసుకోవాల్సివచ్చింది. ఈ పరిణామాల మధ్యే ఆదివారం పలుచోట్ల ఘర్షణలు జరుగుతుండగానే వైసీపీ అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి ప్రయత్నించినట్లుగా చెబుతున్నారు. అయితే మధ్యాహ్నం మూడు గంటలలోపు నామినేషన్ కేంద్రంలోకి వచ్చిన వారికే అధికారులు అనుమతిచ్చినట్లుగా చెబుతున్నారు. దీంతో రాయచోటిలో వైసీపీ చైర్మన్ అభ్యర్థితోపాటు కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేయలేకపోయారని అంటున్నారు.రాయచోటిలో మూడు రోజులుగా ఘర్షణలు కొనసాగుతున్నాయి. 16వ తేదీన వైసీపీ కార్యాలయంలో వాహనాలకు గుర్తు తెలియని వ్యక్తులు దహనం చేశారు. అప్పుడు మొదలైన ఉద్రిక్తతలు మూడు రోజు వరకు కొనసాగాయి. ఈ పరిస్థితుల్లో వైసీపీ అభ్యర్థులు నామినేషన్ కేంద్రానికి సమయం లోగా వెళ్లలేకపోయారని అంటున్నారు. ఇక దర్శిలోనూ ఇదే పరిస్థితి నెలకుందని చెబుతున్నారు. దర్శిలో నామినేషన్ వేయలేక 25 మంది అభ్యర్థులు వెనుదిరిగారు. పిడుగురాళ్లలో వైసీపీ చైర్మన్ అభ్యర్థి 20 నిమిషాలు ఆలస్యంగా రావడంతో ఎన్నికల అధికారులు అనుమతించలేదు. ఈ పరిణామాలతో మూడు చోట్ల వైసీపీ పోటీ లేకుండానే మున్సిపల్ ఎన్నికలు జరిగే పరిస్థితి ఉందని అంటున్నారు. అయితే అక్కడ ఇప్పటికే నామినేషన్ వేసిన అభ్యర్థులకు వైసీపీ మద్దతు ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఇదే సమయంలో టీడీపీ కూటమికి వ్యతిరేకంగా నామినేషన్లు వేసిన వారితో ఉపసంహరణకు ప్రయత్నాలు జరుగుతున్నాయని ప్రచారం జరుగుతోంది. మొత్తానికి తొలి ఘట్టం ముగియడంతో నామినేషన్ల ఉపసంహరణకు ఒత్తిళ్లు పెరిగే అవకాశం ఉందని అంటున్నారు. దీంతో రాజకీయం ఉత్కంఠ రేపుతోందని అంటున్నారు.

# నెల్లూరులో రూప్‌కుమార్‌కు లక్కు చిక్కేనా.. ?



నెల్లూరు కార్పొరేషన్ పరిధిలో ఎవరు ఊహించని విధంగా టిడిపి అధినేత చంద్రబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. గత ఎన్నికల తర్వాత టిడిపిలోకి వచ్చిన రూపు కుమార్ కు మేయర్ స్థానం అప్పగించారు. నిజానికి ప్రస్తుతం మంత్రిగా ఉన్న నారాయణ, నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి వంటి బలమైన నాయకులు చేసిన లాబీయింగ్ కూడా పక్కనపెట్టి చంద్రబాబు రూప్ కుమార్ కు అవకాశం కల్పించారు. ఇది ఒక రకంగా ఆయనకు లక్ అనే చెప్పాలి. అయితే, అసలు సమస్య ఇప్పుడే మొదలైంది. అంతర్గతంగా రూప్ కుమార్ చుట్టూ విభేదాలు ముసురుతున్నాయి.టీడీపీ కీలక నాయకులు ఆయన ఎంపికను తీవ్రంగా విభేదిస్తున్నారు. స్థానికంగా తీవ్ర ఆరోపణలు ఉన్న రూప్ కుమార్ కు టికెట్ ఇవ్వడం పట్ల సీనియర్ నాయకులు గుస్సాగా ఉన్నారు. ముఖ్యంగా మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి, నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి సైతం రూప్ కుమార్ ఎంపికపై మౌనంగా ఉండిపోయారు. పార్టీ పరంగా తీసుకున్న నిర్ణయం కావడంతో పార్టీ అధిష్టానానికి వ్యతిరేకంగా మాట్లాడడం ఇష్టం లేక వారు సైలెంట్ అయిపోయారు. కానీ, అంతర్గతంగా మాత్రం రూప్ కుమార్ ఎలా గెలుస్తాడో చూస్తామని ఒకరిద్దరు నాయకులు వ్యాఖ్యానించడం గమనార్హం.ఈ నేపథ్యంలో టికెట్ దక్కించుకున్నంత ఈజీగా రూప్ కుమార్‌కు గెలుపు సాధ్యం అవుతుందా అనేది ప్రశ్న. ముఖ్యంగా వైసిపి హయంలో రూపు కుమార్ వ్యవహరించిన తీరు, ఆయినపై వచ్చిన ఆరోపణలు వంటివి ఇప్పటికీ లైవ్ లోనే ఉన్నాయి. వాటిపై గతంలో టిడిపి సీనియర్ నాయకులు తీవ్ర విమర్శలు గుప్పించారు. అలాంటిది ఇప్పుడు రూప్ కుమార్ కి అవకాశం ఇవ్వడం పై వారంతా ఆగ్రహంతో ఉన్నారు. అయితే పైకి మాత్రం ఎవరూ మాట్లాడటం లేదు. ఇది ఎన్నికల ప్రచారంపైన, అదేవిధంగా గెలుపు పైన కూడా ప్రభావం చూపించే అవకాశం ఉందని పరిశీలకులు భావిస్తున్నారు.మరీ ముఖ్యంగా టిడిపి క్యాడర్లో రూప్ కుమార్ పై పెద్దగా పాజిటివ్ చర్చ అయితే నడవడం లేదు. ఆయనను ఇప్పటికీ వైసీపీ నుంచి వచ్చిన నాయకుడిగానే చూస్తున్నారు. గతంలో స్థానికంగా పదవులు నిర్వహించి ఉన్నప్పటికీ బలమైన కేడర్‌ను ఆయన సంపాదించుకోలేకపోయారు. మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ కు స్వయానా బంధువు కావడం, ఆయన అనుచరులే ఈయనకి కూడా పనిచేస్తున్న నేపథ్యంలో ఇప్పుడు కూటమి పార్టీలను ఐక్యంగా చేయటం వారిని తనవైపు తిప్పుకోవటం అనేది రూప్ కుమార్ కు అత్యంత సంక్లిష్టమైన అంశంగా మారింది.నామినేషన్ వేయడం తేలికే కావచ్చు. కానీ, తీవ్రమైన పోటీలో గెలుపు గుర్రం ఎక్కడం అత్యంత ప్రధానమైన అంశం. దీనికి అన్ని వర్గాలు చేతులు కలపాల్సిన అవసరం ఉంది. కానీ, ప్రస్తుతం ఆయన పరిస్థితిని గమనిస్తే మంత్రి నారాయణ సహా సీనియర్ నాయకులు అందరూ సైలెంట్ అయిపోవడం రూప్ కుమార్ పట్ల పెద్దగా సానుకూల ధోరణి వ్యక్తం చేయకపోవడం వంటివి పెద్ద సమస్యగా మారుతున్నాయి. దీంతో రూప్ కుమార్ ఏ మేరకు విజయం దక్కించుకుంటారనేది చూడాలి.

# మళ్లీ రంగంలోకి బాబు.. సమస్యలు సెట్‌రైట్.. !



టిడిపి అధినేత చంద్రబాబు మళ్ళీ రంగంలోకి దిగుతున్నారా? పార్టీ నాయకులు కార్యకర్తలతో ఆయన వరుస పెట్టి సమావేశాలు నిర్వహించాలని భావిస్తున్నారా? అవసరమైతే జిల్లాల్లోనూ పర్యటించనున్నారా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. తాజాగా కూటమి పొత్తులో భాగంగా 20 స్థానాలకు పైగా మున్సిపల్ సీట్లను జనసేనకు కేటాయించారు. ఇది టిడిపి నాయకులు తప్పు పట్టకపోయినప్పటికీ తాము కోరుకున్న స్థానాలను లేదా తమకు బలంగా ఉన్న స్థానాలను జనసేనకు ఇవ్వడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా అసంతృప్తి వ్యక్తం అవుతోంది.సాలూరులో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ఏకంగా కన్నీరు పెట్టుకున్న ఉదంతాలు, అలాగే శ్రీకాకుళం లో మాజీ మంత్రి, రాజాం ఎమ్మెల్యే కొండ్రు మురళి తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేయడం వంటివి పార్టీలో హైలెట్ గా మారాయి. ఇవి ఒకరకంగా చిన్నవే అయినప్పటికీ ఎన్నికల సమయానికి కూటమిపై ప్రభావం చూపించే అవకాశం ఉందని చంద్రబాబు భావిస్తున్నారు. టిడిపిలో ఎంపికల విషయంలో కూడా తమ్ముళ్లు అసంతృప్తితో ఉన్నారు. తాము కోరుకున్న వారికి లేదా తాము ఆశించిన వారికి అవకాశం కల్పించలేదని అధిష్టానం పై ఒకింత ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఇది ఇలా కొనసాగితే పార్టీకి నష్టం వస్తుందని భావిస్తున్న చంద్రబాబు.. నామినేషన్ల పర్వం పూర్తి కాగానే అంటే ఒకటి రెండు రోజుల్లోనే ఆయన పార్టీ నాయకులతో సుదీర్ఘ సమావేశం నిర్వహించాలని భావిస్తున్నారు. అదేవిధంగా తానే స్వయంగా అవసరమైతే జిల్లాల్లో పర్యటించాలని కూడా నిర్ణయించుకున్నారు. తద్వారా ప్రస్తుతం నెలకొన్న అసంసత్తులు, సమస్యలు పరిష్కారం అవుతాయని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా టిడిపి గెలుపు ఓటముల కంటే కూడా కూటమిగా ఉన్న జనసేన పార్టీపై ఎక్కువగా చంద్రబాబు దృష్టి పెడుతున్నారనే చెప్పాలి.21 మున్సిపాలిటీ స్థానాలతో పాటు నాలుగు కార్పొరేషన్ స్థానాలను ఇచ్చిన నేపథ్యంలో వాటిలో ఆ పార్టీని గెలిపించుకోవడం ద్వారా కూటమిగా ఐక్యంగా ఉన్నామన్న సంకేతాలను బలంగా పంపించాలని చంద్రబాబు భావిస్తున్నారు. ఈ నేపథ్యంలోనే ఇక చూస్తూ ఊరుకుంటే కుదరదని క్షేత్రస్థాయిలో ఏర్పడిన సమస్యలను తానే స్వయంగా పరిష్కరించాలని చంద్రబాబు నిర్ణయించుకున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు మంత్రులు.. జిల్లాల ఇన్చార్జి మంత్రులు కూడా స్థానికంగా ఉన్న క్యాడర్ కు సర్ది చెప్పే ప్రయత్నం చేశారు. కానీ ఈ సర్దుబాట్లు పెద్దగా ఫలించే అవకాశం కనిపించడం లేదని అంచనా వేస్తున్న నేపథ్యంలో కచ్చితంగా చంద్రబాబు రంగంలోకి దిగుతారని అంటున్నారు.

## ఐసీసీ ట్రోఫీ గెలవాలి.. పాకిస్థాన్‌పై తీవ్ర ఒత్తిడి: ఫఖర్ జమాన్ సంచలన వ్యాఖ్యలు




దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న 2027 వన్డే ప్రపంచ కప్ కు ముందు పాకిస్థాన్ క్రికెట్ జట్టులో అంతర్గత మథనం మొదలైంది. ఇటీవల కాలంలో వరుస అంతర్జాతీయ పరాజయాలతో పాటు ఇంగ్లాండ్ పర్యటనలో క్లీన్ స్వీప్ ఎదుర్కొన్న పాక్ జట్టుపై అభిమానుల నుంచి విమర్శల వర్షం కురుస్తోంది. ఈ నేపథ్యంలో శ్రీలంక, ఇంగ్లాండ్‌లతో రవల్పిండి వేదికగా ఈరోజు (2026, అక్టోబర్ 18, ఆదివారం) ప్రారంభమయ్యే ముక్కోణపు వన్డే సిరీస్ ( తొలి మ్యాచ్‌కు ముందు పాకిస్థాన్ డాషింగ్ ఓపెనర్ ఫఖర్ జమాన్ సంచలన వ్యాఖ్యలు చేశాడు.

**2017 నుంచి ఐసీసీ ట్రోఫీ లేక తీవ్ర ఒత్తిడిలో ఉన్నాం:**

పాకిస్థాన్ జట్టు 2017 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత ఇప్పటి వరకు ఒక్క ఐసీసీ ట్రోఫీ కూడా గెలవకపోవడంపై ఆటగాళ్లపై తీవ్ర ఒత్తిడి పెరిగిందని ఫఖర్ జమాన్ తెలిపాడు.

తీవ్ర నిరాశలో అభిమానులు: సుదీర్ఘకాలంగా మేము ఐసీసీ టైటిల్ సాధించకపోవడంతో దేశ ప్రజలు, అభిమానులు తీవ్ర నిరాశలో ఉన్నారని తెలుసు.జ మేము బాగా ఆడినప్పుడు ఎంత ప్రేమాభిమానాలు చూపిస్తారో, విఫలమైనప్పుడు అంతే అసంతృప్తి చెందుతారు.. ఈ ట్రోఫీ కరువుకు ముగింపు పలకడంపై జట్టులో నిరంతరం విస్తృత చర్చలు జరుగుతున్నాయని ఫఖర్ వ్యాఖ్యానించాడు.

**2027 ప్రపంచ కప్ గెలవడానికి ఫఖర్ ప్లాన్ ఇదిగో:**

రాబోయే వన్డే ప్రపంచ కప్ కోసం ఇప్పటి నుంచే సరైన తుది జట్టు కలయికను రూపొందించుకోవడం అత్యంత కీలకమని ఫఖర్ జమాన్ తెలిపాడు.

ఫస్ట్ క్లాస్ క్రికెట్ ప్రాధాన్యత: టీ20ల నుంచి నేరుగా వన్డే ఫార్మాట్‌కు మారడం చాలా కష్టమని, కానీ ఫస్ట్-క్లాస్ (రెడ్ బాల్) క్రీడలు ఆడి వన్డేల్లోకి రావడం వల్ల ఆటగాళ్లకు శారీరకంగా, మానసికంగా ఎంతో ఉపయోగపడుతుందని చెప్పాడు. ప్రస్తుత పాకిస్థాన్ ఆటగాళ్లంతా స్వదేశీ ఫస్ట్-క్లాస్ సీజన్ ఆడి మంచి ఫామ్‌తో ఈ ట్రై-సిరీస్‌లోకి అడుగుపెడుతున్నారని, ఇది 2027 వరల్డ్ కప్ వేటకు మంచి పునాది అని విశ్వాసం వ్యక్తం చేశాడు.

# వైభవ్ చానా మంచి ఆటగాడు.. కాస్త ఓపికతో ఉంటే ఛాన్స్‌లు వస్తాయి: శ్రేయస్ అయ్యర్

భారత టీ20 జట్టులో 15 ఏళ్ల యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ని వరుసగా బెంచ్ మీదనే కుర్చొబెట్టడం ఇప్పుడు తీవ్ర చర్చనీయాంశంగా మారింది. వెస్టిండీస్‌తో ఇటీవల ముగిసిన ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌లో ఒక్క మ్యాచ్‌లోనూ వైభవ్‌కు తుది జట్టు లో ఆడే అవకాశం దక్కలేదు. ఈ ఏడాది జూలైలో ఇంగ్లాండ్‌పై అంతర్జాతీయ టీ20ల్లోకి అరంగేట్రం చేసిన సూర్యవంశీ, స్వదేశంలో ఇప్పటి వరకు ఒక్క మ్యాచ్ కూడా ఆడలేకపోయాడు. ఐర్లాండ్, అఫ్ఘనిస్థాన్, జపాన్, వెస్టిండీస్ సిరీస్‌లలో అతను బెంచ్ కే పరిమితమయ్యాడు.



**ఓపికతో వేచి చూడాల్సిందే: శ్రేయస్**

వెస్టిండీస్ సిరీస్ ముగిసిన అనంతరం భారత కెప్టెన్ శ్రేయస్ అయ్యర్ మాట్లాడుతూ.. వైభవ్‌కు నేను ఎప్పుడూ చెబుతుంటాను.. నీకు అవకాశాలు తప్పకుండా వస్తాయి, నీ ప్రాసెస్, మైండ్‌సెట్‌ను సరిగ్గా ఉంచుకుని అవకాశాల గురించి ఎక్కువ ఆలోచించకూడదు.. కొన్నిసార్లు వేచి చూడక తప్పదు.. ప్రస్తుతం జట్టులో ఓపెనర్లుగా ఉన్న ఇద్దరు (అభిషేక్ శర్మ, సంజు శాంసన్) నిలకడగా రాణిస్తున్నారని శ్రేయస్ చెప్పుకొచ్చాడు.

**టీమిండియాపై కోచ్ మనీష్ ఓఝా ఫైర్:**

సూర్యవంశీకి అవకాశం ఇవ్వకపోవడంపై అతని చిన్ననాటి కోచ్ మనీష్ ఓఝా తీవ్రంగా మండిపడ్డాడు. ఈ చిన్న వయసులో ప్రతి మ్యాచ్ ఆడటం ద్వారానే ఆటగాడు మానసికంగా దృఢంగా మారతాడు, అతని గేమ్‌లో మెరుగులు దిద్దుకుంటాయి. కానీ అతను బయట కూర్చొని వాటర్ సీసాలు అందిస్తున్నాడు.. ప్రస్తుతం ఉన్న మేనేజ్‌మెంట్ నియంతృత్వం ప్రదర్శిస్తోందని ఆరోపించాడు.

**నెక్స్ట్ టార్గెట్ న్యూజిలాండ్ సిరీస్:**

ఏషియన్ గేమ్స్ 2026లో స్వర్ణ పతకం సాధించిన భారత జట్టులో భాగమైన సూర్యవంశీ, త్వరలోనే ప్రారంభం కానున్న న్యూజిలాండ్ ౨20 సిరీస్ కోసం పయనం కానున్నాడు. ఈ టూర్‌లోనైనా ఈ యంగ్ లెఫ్ట్ హ్యాండర్‌కు తుది జట్టులో అవకాశం దక్కుతుందో లేదో వేచి చూడాల్సి ఉంది.

# ఒక్క పరుగుకే గిల్ ను వెనక్కిపంపిన ఛత్తీస్‌గఢ్ బౌలర్..

టీమిండియా టెస్టు, వన్డే కెప్టెన్ శుభ్‌మన్ గిల్‌కు రంజీ ట్రోఫీ రీఎంట్రీ కలిసిరాలేదు. భారీ అంచనాలతో బరిలోకి దిగిన అతను, ఛత్తీస్‌గఢ్‌తో జరుగుతున్న మ్యాచ్‌లో దారుణంగా విఫలమయ్యాడు. పంజాబ్ తరఫున ఆడుతున్న గిల్, కేవలం ఒక్క పరుగు మాత్రమే చేసి పెవిలియన్‌కు చేరాడు. ఛత్తీస్‌గఢ్ లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ అజయ్ మండల్ అద్భుతమైన బంతితో అతడిని క్లీన్ బౌల్డ్ చేసి అందరినీ ఆశ్చర్యపరిచాడు.మొహాలీలోని కొత్త పీసీఏ స్టేడియంలో ఆదివారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో పంజాబ్ జట్టులో గిల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చాడు. ఇన్నింగ్స్ 27వ ఓవర్‌లో బౌలింగ్‌కు వచ్చిన అజయ్ మండల్.. తన మూడో బంతికే గిల్‌ను బోల్తా కొట్టించాడు. బంతి లైన్ ను అంచనా వేయడంలో పూర్తిగా విఫలమైన గిల్, దాన్ని అడ్డుకోలేకపోయాడు. బంతి నేరుగా బ్యాట్, ప్యాడ్ మధ్యలో నుంచి దూసుకెళ్లి మిడిల్ స్టంప్‌ను గిరాటేసింది. దీంతో కేవలం 5 బంతులు ఎదుర్కొని ఒక్క పరుగుకే గిల్ తన ఇన్నింగ్స్‌ను ముగించాడు.భారత జట్టు త్వరలో న్యూజిలాండ్ పర్యటనకు వెళ్లనున్న విషయం తెలిసిందే. ఈ కీలక పర్యటనకు ముందు రెడ్ బాల్ క్రికెట్‌లో తగినంత ప్రాక్టీస్ పొందాలనే ఉద్దేశంతోనే గిల్ ఈ రంజీ మ్యాచ్‌లో ఆడేందుకు నిర్ణయించుకున్నాడు. సీజన్‌లోని తొలి మ్యాచ్‌కు దూరంగా ఉన్న అతను, ఈ మ్యాచ్ కోసం ప్రత్యేకంగా అందుబాటులోకి వచ్చాడు. కానీ, ఊహించని విధంగా విఫలం కావడం అభిమానులను నిరాశపరిచింది.న్యూజిలాండ్ పర్యటనలో భారత జట్టు 5 వన్డేలు, 2 టెస్టులు ఆడనుంది. 2027 వన్డే ప్రపంచకప్‌కు సన్నాహకంగా, వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్ (ఔజ) ఫైనల్ రేసులో నిలవడానికి ఈ సిరీస్ భారత్‌కు చాలా కీలకం. అయితే, గిల్ తొలి మూడు వన్డేల్లో మాత్రమే ఆడి, టెస్ట్ సిరీస్‌కు సంసిద్ధం కావడానికి చివరి రెండు వన్డేలకు దూరం కానున్నట్లు సమాచారం.



ఇదిలా ఉండగా, మరోవైపు సీనియర్ పేసర్ మహమ్మద్ షమీ బెంగాల్ తరఫున సర్వీసెస్‌తో జరుగుతున్న మ్యాచ్‌కు దూరమయ్యాడు. అతని స్థానంలో సోదరుడు మహమ్మద్ కైఫ్ జట్టులోకి వచ్చాడు. 2025 ఛాంపియన్స్ ట్రోఫీ తర్వాత భారత జట్టులో చోటు కోల్పోయిన షమీ, న్యూజిలాండ్ పర్యటనకు కూడా ఎంపిక కాలేదు. అయితే, దేశవాళీ క్రికెట్‌లో మాత్రం అతను నిలకడగా రాణిస్తున్నాడు.

# ఆరెంజ్ మూవీలోని ఒక్క సీన్ తీసుకొని సినిమా చేసిన యంగ్ డైరెక్టర్...సూపర్ హిట్ అయిందిగా..



పాలక్ తివారీ పర్పుల్ డే లుక్ అందరినీ ఆకట్టుకుంది

తెలుగు సినిమా ఇండస్ట్రీ సక్సెస్ ఫుల్ గా ముందుకు దూసుకెళ్తుంది. ప్రస్తుతం ఇండియా వైడ్ గా మన హీరోలకు ఉన్న క్రేజ్ నెక్స్ట్ లెవెల్ అనే చెప్పాలి. రామ్ చరణ్ హీరోగా బొమ్మరిల్లు భాస్కర్ దర్శకత్వంలో తెరకెక్కిన 'ఆరెంజ్' సినిమా ఆశించిన మేరకు విజయాన్ని సాధించలేదు. మగధీర తర్వాత వచ్చిన సినిమా కాబట్టి ఈ మూవీ మీద భారీ హైప్ ఉండటంతో ఈ మూవీ ప్రేక్షకుల అంచనాలను అందుకోలేకపోయింది. మొత్తానికైతే ఈ సినిమా రిజల్ట్ తేడా కొట్టడంతో బొమ్మరిల్లు భాస్కర్ మీద తీవ్రమైన విమర్శలైతే వచ్చాయి. అప్పట్లో ఈ సినిమా ఫ్లాప్ అయినప్పటికి ఇప్పుడు మాత్రం కల్ట్ క్లాసిక్ సినిమాగా చెబుతున్నారు. రీ రిలీజ్ చేసినప్పుడు ఈ సినిమాని చూడడానికి యావత్ తెలుగు సినిమా ప్రేక్షకులంతా ఇంట్రెస్ట్ చూపించారు. మొదట మూవీ రిలీజ్ అయినప్పుడు ఆ టైమ్ లో ఉన్న ప్రేక్షకుల మైండ్సెట్ కి రీచ్ అవ్వలేదు. కానీ ఇప్పుడున్న జనరేషన్ కి ఈ సినిమా పర్ఫెక్ట్ గా మ్యాచ్ అయింది అంటూ చాలామంది సినీ విమర్శకులు సైతం కామెంట్లు చేయడం విశేషం...

**ఒక్క సీన్ తో సినిమానే వచ్చిందా**

ఆరెంజ్ సినిమాలో ఫోన్స్ ఎక్స్ఛేంజ్ చేసుకోవడం మీద ఒక సీన్ ఉంటుంది. అప్పట్లో ఫోన్ యూజ్ ఎక్కువగా లేదు. కాబట్టి ఆ ఫోన్ ఇచ్చే సీన్ పెద్దగా ఎఫెక్టివ్ గా అనిపించలేదు. కానీ ఇప్పుడున్న జనాలు ఫోన్ కి ఎక్కువగా అడిక్ట్ అయిపోయారు. ఒకరి ఫోన్లో ఎన్నో సీక్రెట్ లు ఉంటాయి. ఫోన్స్ ఇవ్వడానికి ఎవ్వరు ఇష్టపడరు. అదే పాయింట్ మీద యంగ్ డైరెక్టర్ అయిన ప్రదీప్ రంగనాథన్ 'లవ్ టుడే' సినిమా చేశాడు. ఈ సినిమా సూపర్ సక్సెస్ అయింది. ఆ థాట్ ఈ జనరేషన్ ప్రేక్షకులకు కనెక్ట్ అయ్యే విధంగా ఉండడంతో సినిమా సూపర్ సక్సెస్ అయింది.

ఆరెంజ్ సినిమా అప్పుడు ఆడక పోవడానికి కారణం అప్పుడు ఫోన్లు వాడే వాళ్ళ సంఖ్య తక్కువగా ఉంది. అలాగే ఆ సన్నివేశం ప్రేక్షకులకు పెద్దగా



ఎఫెక్టివ్ గా అనిపించలేదు. ఒక సినిమా సక్సెస్ అవ్వాలంటే అప్పుడు ఉన్న పరిస్థితులను బట్టి అప్పుడున్న ప్రేక్షకుల మెంటాలిటీని బేస్ చేసుకొని అందరికీ కనెక్ట్ అయ్యే విధంగా సినిమాని తెరకెక్కించాలి. అడ్వాన్స్డ్ ఆలోచనలతో సినిమాని తీస్తే కొన్ని సందర్భాల్లో సక్సెస్ ని సాధించవచ్చు కానీ అప్పుడున్న ప్రేక్షకుల మైండ్ సెట్ ప్రకారం ఆ సినిమా ఎక్కువ మందికి రీచ్ అయ్యే అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి...



ప్రకృతి పావని షీర్ మెటాలిక్ గ్రే ఎన్‌సెంబుల్‌లో తలదాచుకుంది

Printed By Published By Gantyada Apparao On Behalf Of Gantyada Apparao, Printed At Sri Sai Ganga Printers And Publications D.No: 49-1-35, Miriyalapalem Center, Railway Station Road, Prakasam, Andhra Pradesh - 523001 And Published At published at D V RAO, FLAT NO: 402, VIGNESWARA PRANATHI REDDY TOWERS, OPP. BHARAT PETROLBUNK, VIDYANAGAR, TIRUPATI Dist.,editor GANTYADA APPARAO. PRGI Registration No. "APTEL/25/A4409" e-mail :editorpenpower@gmail.com, Mobile: 9059465965